# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, సెప్టెంబరు16, 2023


## ఆ బిల్లులు ఆమోదించాలి

- చట్టసభల్లో ఓబీసీలు, మహిళలకు 33% కోటా బిల్లులు వచ్చే సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలి
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఏకగ్రీవ తీర్మానం
- పార్లమెంటు ప్రత్యేక భేటీలో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చ
- కవితకు ఈడీ నోటీసుల వెనుక రాజకీయం

## నేడే 'పాలమూరు' ఎత్తిపోత

- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- నార్లాపూర్ ఇంటెక్‌వెల్ నుంచి అక్కడి జలాశయంలోకి కృష్ణా జలాల ఎత్తిపోత
- జలాశయంలోకి చేరిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేయనున్న ముఖ్యమంత్రి
- కొల్లాపూర్‌లో సభలో ప్రసంగించనున్న సీఎం





## నేడు సోనియా సమక్షంలో కాంగ్రెస్ గూటికి తుమ్మల

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం కాంగ్రెస్‌లో చేరనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశాల విరామ సమయంలో ఆ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

2



## విమోచనోద్యమ స్ఫూర్తితో సమరం

### బీఆర్ఎస్ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాటం: కిషన్‌రెడ్డి

**పరకాల, సెప్టెంబరు 15:** విమోచనోద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో మరో సమరం మొదలైందని, బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ చరిత్రను దాచాయని ఆరోపించారు. నిజాం హయాం నాటి రక్తచరిత్రను అణచివేసేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందన్నారు. "సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించకుండా కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ

2



## రాజకీయాల్లో ఉన్నంత కాలం సేవ చేస్తా

### పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు

**సిరిసిల్ల:** 'సిరిసిల్ల ప్రజలపై నమ్మకమే నాధైర్యం. పైసలకు అమ్ముడు పోరు, అంగడి సరుకు సిరిసిల్లలో లేదు. కన్నతల్లి జన్మనిస్తే రాజకీయ జన్మనిచ్చింది సిరిసిల్ల. రాజకీయంలో ఉన్నంత కాలం, మీ దయ ఉన్నంత కాలం సిరిసిల్ల ప్రజలకు సేవచేస్తా' అని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. సిరిసిల్ల మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞత సభ నిర్వహించారు. జనసందోహం మధ్య రెండు పిడికిళ్లతో చేతులెత్తి కేసీఆర్‌కు కృతజ్ఞతగా నినాదాలు చేశారు. మొండి చేయి డేంజర్.. పిడికిలి

2



## టెట్ ప్రశాంతం

సంగారెడ్డి జిల్లాలో 88 శాతం..
మెదక్ జిల్లాలో 93.4 శాతం హాజరు

2

# మన డాక్టర్లు.. దేశానికి రక్ష!

- తొమ్మిది ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్
- రాష్ట్రంలో ఏటా 10 వేల మంది కొత్త డాక్టర్లు వస్తారు
- తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది
- ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ అనే లక్ష్యానికి చేరువయ్యాం
- ఈ కాలేజీల ఆస్పత్రులతో పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుతాయి
- వచ్చే ఏడాది మరో 8 కొత్త వైద్య కళాశాలలు ప్రారంభిస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నట్టు వెల్లడి
- జిల్లాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రం ఏటా పది వేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుందని.. ఇది భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాత్మకమని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి, రోగ నిరోధక శక్తి ఉండటానికి తెల్లరక్త కణాలు ఏ విధంగా పనిచేస్తయో.. తెలంగాణ ఉత్పత్తి చేసే తెల్లకోటు డాక్టర్లు రాష్ట్రానికే కాకుండా దేశానికి రక్షగా నిలుస్తారని చెప్పారు. రాష్ట్ర వైద్య రంగం దేశానికే ఆదర్శంగా నిలిచేలా పురోగమించడం మనకు గర్వకారణమన్నారు. శుక్రవారం కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో కలిపి మొత్తం 9 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీఎం చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే.."తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది. రాష్ట్ర వైద్య రంగ చరిత్రలో చారిత్రక ఘట్టం ఇది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే లక్ష్యానికి చేరువయ్యాం. తెలంగాణ వాళ్లకు పరిపాలన చేతకాదని ఎకసెక్కాలు పలికిన వారి సమయంలో తెలంగాణలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే ఇప్పుడు 26కు చేరుకున్నాయి. వచ్చే ఏడాది మరో 8 వైద్య కాలేజీలను ప్రారంభించుకోనున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా మొత్తం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఉంటాయి. వెనుకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నాం. గతంలో ఒక్క కాలేజీ కూడా లేని ఉమ్మడి నల్గొండలో మూడు వైద్యకళాశాలలు ఏర్పాటు చేసుకున్నాం. ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ వంటి అడవి బిడ్డలు నివసించే ప్రాంతాలను జిల్లా కేంద్రాలుగా చేసి మెడికల్ కాలేజీలను స్థాపించుకున్నాం. హరీశ్‌రావు ఆరోగ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టాక డైనమిక్‌గా పనిచేస్తున్నారు. మంచి విజయాలు సాధించారు.

### ఏటా పది వేల మంది డాక్టర్లు..

తెలంగాణలో 2014లో 2,850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే.. ఇప్పుడు 8,515కు చేరుకున్నాయి. ఇందులో 85శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కేలా చర్యలు చేపట్టాం. మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలు కలిపి తెలంగాణ రాష్ట్రం నుంచి ఏటా 10వేల మంది డాక్టర్లను తయారుచేసే స్థాయికి ఎదుగుతున్నాం. వారు రాష్ట్రానికే కాకుండా దేశమంతటికీ సేవలు అందిస్తారు.

### ప్రజలకు మంచి వైద్య సేవలు కూడా..

దేశంలోనే అత్యధికంగా ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లున్న ఏకైక రాష్ట్రం మనదే. 34 వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉండే 34 పెద్దాస్పత్రులలో వేలాది పడకలతో పేదలకు మంచి వైద్య సేవలు అందుతాయి. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కోర్సులు పెడుతున్నాం. 2014లో రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రుల్లో 17వేల పడకలుంటే.. ఇప్పుడు 34 వేలకు పెరిగాయి. మరో 6 ఆస్పత్రులు నిర్మాణంలో ఉన్నాయి. వరంగల్‌లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తున్నాం. హైదరాబాద్‌లో టిమ్స్ బ్యానర్ కింద నాలుగు ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. నిమ్స్‌ను విస్తరిస్తున్నాం. మొత్తంగా బెడ్ల సంఖ్యను 50వేలకు పెంచుకుంటున్నాం. ఏవైనా విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎదుర్కొనేందుకు మొత్తం 50వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్‌గా సిద్ధం చేసుకుంటున్నాం.

### రాష్ట్రంలో మానవీయ పాలన

తెలంగాణలో మానవీయ పాలన కొనసాగుతోంది. అమ్మఒడి వాహనాలు ఏర్పాటు చేసి గోండు గూడాలు, ఆదివాసీ, బంజారా తండాలు, మారుమూల ప్రాంతాల్లోని గర్భవతులను ఆస్పత్రులకు తరలిస్తున్నాం. ప్రసవం అయ్యాక తిరిగి ఇంటివద్ద దింపుతున్నాం. తల్లీపిల్లల కోసం కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలను అమలు చేస్తున్నాం. వైద్య వృత్తి పవిత్రమైనది. తెలంగాణ వైద్యులంటే గొప్ప పేరు రావాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలి.." అని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

### దేశ చరిత్రలోనే తొలిసారి: హరీశ్‌రావు

ఒక రాష్ట్రం ఒకేసారి తొమ్మిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించడం దేశ వైద్య రంగ చరిత్రలోనే మొదటిసారని.. ఇది సీఎం కేసీఆర్ పట్టుదలకు నిదర్శనమని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇది రాష్ట్ర చరిత్రలో సుదినమని చెప్పారు. గత ఏడాది ఒకేసారి 8 కాలేజీలు ప్రారంభించి రికార్డు సృష్టించామని, ఈసారి మన రికార్డును మనమే అధిగమించామని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లలో ఒక్క తెలంగాణ వాటానే 43 శాతమని వివరించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు, 24 గంటల విద్యుత్తు సరఫరా, జిల్లాకో మెడికల్ కాలేజీ, రైతుబంధు వంటి కార్యక్రమాలతో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. కాగా.. సీఎం కాలేజీలను వర్చువల్‌గా ప్రారంభించగా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు జిల్లాల్లో కాలేజీల వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.









# ఐదు అంశాలే ఎజెండాగా!

- హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలకు సర్వం సిద్ధం
- తాజ్ కృష్ణలో 2 రోజుల పాటు కాంగ్రెస్ అగ్రనేతల భేటీ
- ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు వ్యూహం, భారత్ జోడో యాత్ర-2 నిర్వహణ, లోక్‌సభ ఎన్నికలు, ఇండియా కూటమి మధ్య సీట్ల పంపకాలు, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో వైఖరిపై మేధోమథనం
- శుక్రవారమే వచ్చిన 52 మంది..
- నేడు సోనియా, ఖర్గే, రాహుల్, మిగతా నేతల రాక
- 17న తుక్కుగూడ సభకు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన 'కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)' సమావేశాలకు సర్వం సిద్ధమైంది. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో శని, ఆదివారాల్లో జరగనున్న ఈ సమావేశాల్లో కాంగ్రెస్ అతిరథ మహారథులంతా పాల్గొననున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని.. శనివారం మధ్యాహ్నం సీడబ్ల్యూసీ సభ్యులకు టీపీసీసీ విందు అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సీడబ్ల్యూసీ భేటీ మొదలవుతుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**ఐదు కీలక అంశాలు ఎజెండాగా..:** సీడబ్ల్యూసీ భేటీ ముగిసే మరునాటి నుంచే పార్లమెంటు ప్రత్యేక భేటీ జరుగుతుండటం, ఆ సమావేశాల్లో కేంద్రం పలు కీలక బిల్లులను ప్రవేశపెడుతుందన్న అంచనాల నేపథ్యంలో.. హైదరాబాద్ సీడబ్ల్యూసీ సమావేశాల్లో ఏం చర్చిస్తారు? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపై దేశ రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శని, ఆదివారాల్లో జరిగే ఈ సమావేశాల్లో ఐదు కీలక అంశాలపై కాంగ్రెస్ పార్టీ చర్చించనుంది. 'త్వరలోనే జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, భారత్ జోడో యాత్ర%--%2 నిర్వహణ, 2024 లోక్‌సభ ఎన్నికలు, ఆ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య సీట్ల పంపకాలు, ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పాం ్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వైఖరి'పై కాంగ్రెస్ కీలక నేతలు చర్చించి పలు నిర్ణయాలు తీసుకోను న్నారు. ఇదే సమయంలో దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అదానీ వ్యవహారం, ఎన్డీయేకు వ్యతిరేకంగా ఇండి యా కూటమి నేతృత్వంలో చేపట్టాల్సిన పోరాట కార్యాచరణ, ఇండియా కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలను ఆయా రాష్ట్రాల్లో ఎదుర్కోవాల్సిన తీరు తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

### తెలంగాణ పార్టీలో జోష్‌కోసం

త్వరలో తెలంగాణతోపాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో హైదరాబాద్‌లోనే సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించేందుకు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపింది. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు ఉన్నాయని.. ఈ క్రమంలో రాష్ట్ర కేడర్‌లో జోష్ నింపడం, బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కొంటామనే సంకేతాలను ఇవ్వడం కోసం ఇక్కడ సమావేశాలు పెట్టారని చర్చ జరుగుతోంది.

### శుక్రవారమే చేరుకున్న 52 మంది

సీడబ్ల్యూసీలోని సాధారణ సభ్యులతోపాటు శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు కలిపి మొత్తం 84మంది సమావేశాలకు హాజరుకానున్నారు. శుక్రవారమే 52 మంది హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరిలో హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి

- మిగతా 2వ పేజీలో

# సర్కారు బడుల్లో అల్పాహారం

### విజయదశమి కానుకగా అమలుకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

### తమిళనాడు తరహాలో రాష్ట్రంలో కూడా...



**హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విజయదశమి కానుక ముందుగానే ప్రకటించింది. ఉదయం వేళ విద్యార్థులకు అల్పాహారం అందించనుంది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఉదయంపూట విద్యార్థులు ఖాళీ కడుపుతో వస్తుండడంతో చదువుపై ధ్యాస తగ్గుతోందని విద్యాశాఖ వర్గాల పరిశీలనలో తేలింది. దీనిని అధిగమించడంతోపాటు పిల్లలను శారీరకంగా మరింత పటిష్టంగా తయారు చేసే దిశగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకం ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం తమిళనాడు

- మిగతా 2వ పేజీలో

## కవిత బిజీగా ఉంటే రానక్కర్లేదు

- 10 రోజులపాటు సమన్ల నిలిపివేతకు ఈడీ ఓకే
- కవిత పిటిషన్‌పై విచారణ 26న
- ఈడీ విజ్ఞప్తి మేరకు సుప్రీం నిర్ణయం

2

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 16 సెప్టెంబరు, 2023

# టెట్ ప్రశాంతం

## ఆలస్యంగా వచ్చారని సంగారెడ్డిలో ఆరుగురు, మెదక్‌లో ఇద్దరికి అనుమతి నిరాకరణ

**సంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 15:** సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్–2023) శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 23,266 మందికి 20,473 మంది పరీక్ష రాశారు. ఉదయం 57 కేంద్రాలు, మధ్యాహ్నం 42 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. 88 శాతం హాజరు నమోదైందని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. పేపర్–1 పరీక్షకు 13,537 మందికిగాను 11,535 మంది హాజరయ్యారు. పేపర్–2 పరీక్షకు 9,729 మందికి 8,938 మంది హాజరయ్యారు. నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రాల్లోకి అనుమతించబోమని అధికారులు ముందే స్పష్టం చేయడంతో అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. సంగారెడ్డిలోని కరుణ హైస్కూల్ కేంద్రంలో ఆలస్యంగా వచ్చిన ఇద్దరిని, పాత బస్టాండ్ వద్ద ఉన్న బాలికల హైస్కూల్ కేంద్రంలో నలుగురిని అధికారులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. ఇలా ఉండగా మల్కాపూర్ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు కూడా లేకపోవడంతో అభ్యర్థుల వెంట వచ్చినవారు ఇబ్బంది పడ్డారు. మంచినీరు, పార్కింగ్ సౌకర్యం కూడా లేకపోవడంతో సాయంత్రం 5 గంటల వరకు చిన్నపిల్లలతో ఎలా వేచి ఉండాలని? వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఓ అభ్యర్థి వెంట వచ్చిన వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు ట్విటర్ ద్వారా ఫిర్యాదు చేశారు.

### ఉరుకులు.. పరుగులు

**మెదక్ అర్బన్:** ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన అభ్యర్థులను పరుగులు పెట్టించింది. దీంతో గంట ముందుగానే అభ్యర్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మెదక్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ప్రశాంతంగా ముగిసింది. మెదక్‌లో 18, రామాయంపేటలో 3 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం పేపర్–1 పరీక్షకు 5,031 మంది దరఖాస్తు చేసుకోగా ఉండగా.. 4,386(87 శాతం)మంది హాజరయ్యారు. అలాగే... మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన పేపర్–2 పరీక్షకు 3,368 మంది గానూ 3.145 (93.4 శాతం) మంది పరీక్ష రాశారు. జిల్లా కేంద్రంలోని గీతా జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి సిద్దిపేట, చిన్నశంకరంపేటకు చెందిన ఇద్దరు అభ్యర్థులు నిమిషం, రెండు నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారులు లోనికి అనుమతించలేదు. దాంతో వారు నిరాశతో వెనుదిరిగారు. పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షిషా, జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, రాష్ట్ర అబ్జర్వర్ శ్రీనివాసచారి పరిశీలించారు. చంటిపిల్లల తల్లులు పరీక్ష రాయడానికి వెళ్లగా చిన్నారులను సెంటర్ల బయట కుటుంబ సభ్యులు ఆడిస్తూ కనిపించారు. టెట్ పరీక్ష రాసేందుకు పెద్దఎత్తున తరలిరావడంతో జిల్లాకేంద్రంలో సందడి నెలకొంది. హెూటళ్లు, బస్టాండ్లు కిటకిటలాడాయి.

# కవిత బిజీగా ఉంటే రానక్కర్లేదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:** ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. విచారణకు హాజరు కావాలని జారీ చేసిన నోటీసులను 10 రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలియజేసింది. మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిపించి విచారించడాన్ని సవాలు చేస్తూ గతంలో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను అప్పటికే పెండింగ్‌లో ఉన్న నళినీ చిదంబరం పిటిషన్లతో జత చేసి కోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. తాజాగా మరోసారి కవితకు నోటీసులు అందడంతో ఆమె తరఫున న్యాయవాదుల ప్రస్తావన మేరకు శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు ధూలియాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కవిత పిటిషన్‌పై విచారణ జరిపింది. విచారణ ప్రారంభమైన వెంటనే... కేసు విచారణను వాయిదా వేయాలని ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా ధర్మాసనం విచారణను కొనసాగించింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌధురి వాదిస్తూ.... నళినీ చిదంబరం కేసు తేలే వరకు కవితను ఈడీ కార్యాలయంలో విచారణకు రావాలని పట్టుపట్టబోమని కోర్టుకు ఈడీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే, తాము అలా అనలేదని, నోటీసులు ఇవ్వాల్సి వస్తే వారం రోజుల ముందు నోటీసులు ఇస్తామని అప్పుడు కోర్టుకు చెప్పామని ఎస్వీ రాజు అన్నారు. "మీకు అవే ఉత్తర్వులు కావాలా?" అని ధర్మాసనం ప్రశ్నించగా... నళినీ చిదంబరం కేసులో ఇచ్చిన ఉత్తర్వులు కవితకు వర్తింపజేయాలని విక్రమ్ చౌధురి కోరారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160 ప్రకారం మహిళను విచారణ కోసం కార్యాలయానికి పిలిపించరాదని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కూడా మహిళలకు పలు రక్షణలు కల్పించిందని, బెయిల్ సెక్షన్ 45లో కూడా మహిళలకు అనేక సడలింపులు ఉన్నాయని వివరించారు. కాబట్టి ఈ అంశాన్ని తేల్చాలని విజ్ఞప్తి చేశారు. "సెక్షన్ 160 ఇక్కడ వర్తిస్తుందా లేదా?" అని ధర్మాసనం ఆరా తీయగా... విజయ్ మదన్ లాల్ కేసులో సెక్షన్ 160పై స్పష్టమైన తీర్పు ఉందని ఎస్వీ రాజు బదులిచ్చారు. "ఇప్పుడు ఏం చేయమంటారు?" అని ధర్మాసనం అడగగా... ఒకవేళ కవిత బిజీగా ఉంటే విచారణ తేదీని 10 రోజుల పాటు పొడిగిస్తామని రాజు స్పష్టం చేశారు. మహిళలను కార్యాలయానికి పిలిపించి విచారించవచ్చా లేదా అన్నది తేల్చే వరకు కవితకు నోటీసులు జారీ చేయరాదని ఆదేశించాలని విక్రమ్ చౌధురి విజ్ఞప్తి చేశారు. కాగా, చివరికి ఎస్వీ రాజు విజ్ఞప్తి మేరకు కేసు తదుపరి విచారణను ఈ నెల 26కు వాయిదా వేస్తున్నామని ధర్మాసనం తెలిపింది.

# ఐదు అంశాలే ఎజెండాగా!

(మొదటి పేజీ తరువాయి)



డీకే శివకుమార్, సీడబ్ల్యూసీ సభ్యులు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, ఏకే ఆంటోనీ, రమేశ్ చెన్నితాల, కొడుక్కునిల్ సురేశ్, శశిథరూర్, రణదీప్‌సింగ్ సూర్జేవాలా, రాజీవ్‌శుక్లా, పవన్‌ఖేరా, యశోమతి ఠాకూర్, దీపేందర్ సింగ్ హుడా, ఫూలోదేవి, లాల్జీదేశాయ్, తారిఖ్ అన్వర్, మీరా కుమార్, నెట్టా డిసౌజా, అల్కా లాంబా, బీకే హరిప్రసాద్, మాణిక్యం ఠాగూర్, ఇబోబిసింగ్, ప్రతిభా సింగ్, మనీశ్ తివారీ, గౌరవ్ గొగోయ్, భక్తచరణ్‌దాస్, సుప్రియా షినాటె, దిగ్విజయ్‌సింగ్, కుమారి షెల్జా తదితరులు ఉన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు సోనియా, రాహుల్, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు అశోక్ గెహ్లోట్, సిద్ధరామయ్య, భూపేశ్ భగేల్, మరికొందరు నేతలు శనివారం రానున్నారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ, విజయభేరి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కాంగ్రెస్ జాతీయ నేతలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు.

### బహిరంగ సభ.. నియోజకవర్గ పర్యటనలు

సీడబ్ల్యూసీ సమావేశాలు ముగిశాక 17న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో కాంగ్రెస్ 'విజయభేరి' బహిరంగ సభ జరగనుంది. సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు ఈ సభలో పాల్గొననున్నారు. ఆ సభా వేదికపై నుంచి కాంగ్రెస్ ఎన్నికల హామీలుగా గ్యారంటీ కార్డు స్కీంలను సోనియాగాంధీ ప్రకటించనున్నారు. ఇక ఈ నెల 18న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు జాతీయ స్థాయి నేతలు వెళ్లి.. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్‌లను ప్రజలకు వివరించడంతోపాటు బీఆర్ఎస్ సర్కారు వైఫల్యాలపై చార్జిషీట్లను విడుదల చేయనున్నారు.

# నేడే కాంగ్రెస్‌లోకి తుమ్మల

**సోనియా, రాహుల్ సమక్షంలో చేరిక..**
**సీడబ్ల్యూసీ భేటీకి ముందే..**
**మళ్లీ కాంగ్రెస్‌లోకి నల్లాల ఓదెలు..**
**నేడు కోమటిరెడ్డి సమక్షంలో జిట్టా..**
**18 లేదా 19న ఢిల్లీలో చేరనున్న వేముల వీరేశం**
**హైదరాబాద్ వేదికగానే కాంగ్రెస్‌లోకి షర్మిల..**
**నేడు లేదా రేపు**



**హైదరాబాద్/ఖమ్మం, సెప్టెంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల ముంగిట అధికార బీఆర్ఎసకు పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమైంది. శనివారం హైదరాబాద్‌కు వస్తున్న ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెసలో చేరనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ సమావేశాల ప్రారంభానికి ముందే మధ్యాహ్నం 2 గంటల సమయంలో తుమ్మల కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు పేర్కొన్నాయి. తుమ్మలను కాంగ్రెసలోకి తీసుకువచ్చేందుకు ఆ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు ఆధ్వర్యంలో అధిష్ఠానం గత కొంతకాలంగా సంప్రదింపులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడివిడిగా తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తుమ్మలతో సునీల్ కనుగోలు సంప్రదింపులు కొలిక్కి రావడంతో.. శుక్రవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితర నేతలు హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను లాంఛనంగా ఆహ్వానించారు. శనివారం మంచిరోజైనందున సోనియా గాంధీ సమక్షంలో చేరిక కార్యక్రమం పెట్టుకుందామని వారు ప్రతిపాదించినట్లు, ఇందుకు తుమ్మల కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.

### ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎసకు భారీ నష్టం..!

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై తుమ్మల ప్రభావం బలంగా ఉంది. మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో మంత్రి పదవులు నిర్వహించిన తుమ్మల.. అభివృద్ధి పనులపైనే ప్రధానంగా దృష్టి పెట్టి జిల్లాపై తనదైన ముద్ర వేశారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన రోజుల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభావం నామమాత్రంగానే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. ఆ ఎన్నికల్లో పది నియోజకవర్గాలు కలుపుకొని బీఆర్ఎస్ 1.55 లక్షల ఓట్లు మాత్రమే సాధించగలిగింది. ఇందులో కొత్తగూడెంలో సాధించిన ఓట్లే 50 వేలు ఉన్నాయి. అవే ఎన్నికల్లో టీడీపీకి 4.77 లక్షల ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టిన సీఎం కేసీఆర్.. ఆ పార్టీలో బలమైన నేతగా ఉన్న తుమ్మలను బీఆర్ఎసలో చేర్చుకుని ఎమ్మెల్సీ స్థానాన్ని, మంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ తర్వాత పాలేరుకు జరిగిన ఉప ఎన్నికలో తుమ్మల నాగేశ్వరరావు భారీ ఆధిక్యంతో గెలిచారు. ఆపై జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున టీడీపీ నేతలను బీఆర్ఎసలోకి తీసుకువచ్చారు. దీంతో 2018 ఎన్నికల్లో బీఆర్ఎసకు 6.77 లక్షల ఓట్లు వచ్చాయి. అయినా.. ఆ ఎన్నికల్లో జిల్లాలోని ఖమ్మం మినహా అన్ని స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైంది. పాలేరులో తుమ్మలపై కాంగ్రెస్ నుంచి గెలిచిన కందాళ ఉపేందర్‌రెడ్డి ఆ తర్వాత బీఆర్ఎసలో చేరారు. వచ్చే ఎన్నికలకుగాను పాలేరు టికెట్ ఉపేందర్‌రెడ్డికే ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా తుమ్మల పట్ల సానుభూతి పెల్లుబికింది. ఇదే అదనుగా చక్రం తిప్పిన కాంగ్రెస్ అధిష్ఠానం.. తుమ్మలను తమ పార్టీలో చేరేలా ఒప్పించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాపాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లోనూ తుమ్మల ప్రభావం ఉంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలపై గురి పెట్టిన నేపథ్యంలో తుమ్మల వంటి బలమైన నేత ఆ పార్టీలో చేరడం బీఆర్ఎసకు పెద్ద దెబ్బేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే తుమ్మలను ఖమ్మంనుంచి పోటీచేయించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తుండగా.. ఆయన మాత్రం పాలేరునుంచి పోటీ చేసేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది.

# విమోచనోద్యమస్ఫూర్తితో సమరం

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ గడ్డపై అడుగుపెట్టడం సరికాదు. సోనియా.. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి గుడి వద్ద ముక్కు నేలకు రాసి తప్పు ఒప్పుకోవాలి. కాంగ్రెస్‌కు అసలు తెలంగాణలో సభలు పెట్టే అధికారం ఉందా? అని ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నా" అని కిషన్‌రెడ్డి అన్నారు. సెప్టెంబరు 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హైదరాబాద్ నుంచి హనుమకొండ జిల్లా పరకాల వరకు కిషన్‌రెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. 'చలో పరకాల' పేరిట చేపట్టిన ఈ ర్యాలీ గమ్యస్థానం చేరాక అమరధామం వద్ద నివాళులర్పించారు. బహిరంగ సభలో అమరుల కుటుంబాలను సన్మానించి మాట్లాడారు. ఎందరో ప్రాణత్యాగాలతో త్రివర్ణ పతాకం రెపరెపలాడిందని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలన్న కేసీఆర్ అధికారంలోకి వచ్చాక సమైక్యతా దినోత్సవం అనడం సరికాదన్నారు. మజ్లిస్ పార్టీ ఆత్మ కేసీఆర్ కుటుంబంలో చేరిందని వ్యాఖ్యానించారు.

### సమైక్యమా? విమోచనమా? తేల్చుకుందాం

తెలంగాణకు 1948 సెప్టెంబరు 17నే విముక్తి కలిగిందని.. 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు భారత సైన్యం చేతిలో నిజాం సైన్యం ఓడిపోయిన సంగతి తెలియదా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. మజ్లిస్ మెప్పు కోసమే సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. "పరకాల అమరధామంకు శనివారం కేసీఆర్ రావాలి. నేను కూడా వస్తా. ప్రజల సమక్షంలోనే సమైక్యతా దినమా? విమోచన దినమా? అనేది తేల్చుకుందాం" అని సవాల్ చేశారు. "మజ్లిస్‌కు భయపడి బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించడం లేదు. బీజేపీ అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు. హామీలను నెరవేర్చాలని కోరుతూ ఇందిరా పార్కు వద్ద నిరాహార దీక్ష చేస్తుంటే కేంద్ర మంత్రి అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకెళ్లి అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి 'చలో పరకాల' బైక్ యాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొండమడుగు నుంచి ఆలేరు వరకు భారీ బైక్ ర్యాలీ అనంతరం భువనగిరిలోని అమరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. గవర్నర్ తమిళిసై.. కిషన్‌రెడ్డిని ఫోన్‌లో పరామర్శించారు. నిరాహార దీక్ష సందర్భంగా జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

### కేయూ విద్యార్థులతో దీక్ష విరమణ

కేయూలో అవినీతి, అక్రమాలపై యూజీసీకి ఫిర్యాదు చేద్దామని.. దీనికోసం విద్యార్థులు ఢిల్లీకి రావాలని కిషన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం దీక్ష చేస్తున్న కేయూ విద్యార్థులను ఆయన పరామర్శించారు. కేసీఆర్ నిరంకుశ పాలనతోనే విద్యార్థులపై దాడులు జరిగాయని, కేసులు నమోదు చేశారని ధ్వజమెత్తారు. కేయూ వీసీ రమేశ్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావును తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. నిమ్మరసం ఇచ్చి విద్యార్థుల దీక్షను విరమింపజేశారు.

### కేంద్రం గ్రాంటుతోనే 9 మెడికల్ కాలేజీలు: అర్వింద్



ఎన్నికలున్నందునే 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ఆదరబాదరాగా ప్రారంభించారని.. వీటికి కేంద్ర ప్రభుత్వమే రూ.233 కోట్లు గ్రాంటుగా ఇచ్చిందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నయాపైసా లేదని స్పష్టం చేశారు. బోధన్‌లో 4 వేలమందిపైగా మహారాష్ట్ర ముస్లింలు ఓటరుగా నమోదు చేసుకున్నారని ఆరోపించారు. వీరి పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయన్నారు. వీటిని తొలగించాలని సీఈవో వికాసరాజ్‌ను అర్వింద్ కోరారు.

# కాంగ్రెసలో చేరనున్న వీరేశం, జిట్టా

**నల్లగొండ:** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురైన జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. బాలకృష్ణారెడ్డి శనివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనుండగా, వీరేశం 18 లేదా 19న ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ ఇద్దరు నాయకుల చేరిక పట్ల ఎంపీ కోమటిరెడ్డి మొదట్లో అభ్యంతరం తెలిపారు. అయితే పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని ఒప్పించారు.

# మళ్లీ కాంగ్రెసలోకి ఓదెలు

**మంచిర్యాల:** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్లాల ఓదెలు, ఆయన భార్య, మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు.

### హైదరాబాద్ వేదికగానే కాంగ్రెస్‌లోకి షర్మిల

హైదరాబాద్ వేదికగానే వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్న ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్‌లో చేరనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆమె చేరిక శని లేదా ఆదివారం ఉంటుందని వెల్లడించాయి. వైఎస్సార్‌టీపీ కాంగ్రెసలో విలీనం చేయాలన్న నిర్ణయానికి వచ్చిన షర్మిల తగిన ముహూర్తం కోసం వేచి చూస్తున్నారు. తెలంగాణ కాంగ్రెసలో ఆమె చేరికను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్, ఆయన వర్గం నేతలు వ్యతిరేకించడం, ఇతర కారణాలతో చేరిక వాయిదా పడుతూ వస్తోంది. సీడబ్ల్యూసీ సమావేశాల్లో పాల్గొనేందుకు సోనియా, రాహుల్.. శనివారం హైదరాబాద్ వస్తున్నారు. శనివారం కానీ ఆదివారం కానీ వారి సమక్షంలో షర్మిల కాంగ్రెసలో చేరనున్నారు.

# సర్కారు బడుల్లో అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో అల్పాహారం పథకాన్ని అమలు చేస్తుండగా, అదే తరహాలో మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. అయితే కేవలం ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే కాకుండా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒకటోతరగతి నుంచి పదోతరగతి వరకు ఈ పథకం అమలు చేస్తారు. ఇందులో భాగంగానే విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీఓ 27 జారీ చేశారు.

# రాజకీయాల్లో ఉన్నంత కాలం సేవ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

బిగించాలని అనడంతో హెూరెత్తింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో తెలంగాణ బాగుపడిందా? బతికి చెడరా? ఆలోచించాలని, 65 ఏళ్లలో కాంగ్రెస్ చేయనివి చేసిన మాట వాస్తవమైతే మళ్లీ గెలిపించాలని అన్నారు. ప్రజలను నమ్ముకొని ముందుకు పోతున్నామని, పైసలను నమ్ముకొని కాదని అన్నారు. గతంలో ఎన్నికల్లో పైసలు మందు పోయానని అన్నప్పుడు ఏమిటని కొందరు అడిగారని, సిరిసిల్ల ప్రజలపై నమ్మకమే నాధైర్యమని చెప్పానని అన్నారు. సిరిసిల్లలో ఒక డిగ్రీ కాలేజీ మంజూరైతే ఎక్కడ పెట్టాలని సిరిసిల్ల, వేములవాడ రెండు పట్టణాల మధ్య అగ్రహారం వద్ద పెట్టారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న పరిస్థితులు అవని అన్నారు. ఒక డిగ్రీ కాలేజీ పెట్టే పరిస్థితి లేక గోస పెట్టారన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత సిరిసిల్ల ఎలా మారిందో ఆలోచించాలన్నారు. రెవెన్యూ డివిజన్‌గా ఉన్న పట్టణం జిల్లా కేంద్రంగా మారిందని కలెక్టర్, ఎస్పీ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. డిగ్రీ కాలేజీ కోసం 65 ఏళ్లు తపించిన సిరిసిల్ల ఇప్పుడు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుందని, నర్సింగ్ కాలేజీ, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్, వ్యవసాయ పాలిటెక్నిక్, డిగ్రీకాలేజీలు వచ్చాయని, ఎల్లారెడ్డిపేటలో డిగ్రీ కాలేజీ మంజూరు వచ్చిందని అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి కేజీ టు పీజీ కాలేజీ గంభీరావుపేటలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. విద్య, వైద్య రంగంలో చేసుకున్న విజయాలన్నారు. మిడ్ మానేరు నింపి మల్కపేట రిజర్వాయర్ పూర్తి చేసి రాజన్న సిరిసిల్ల జిల్లాను సస్యశ్యామలం చేస్తుంటే కొందరు ఓర్వలేకపోతున్నారన్నారు. పొలాలకు నీళ్లు వస్తుంటే వాళ్ల కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయని, పొలాలు పచ్చగా ఉంటే వాళ్ల కళ్లు ఎర్రబడుతున్నాయని, కడుపు మాడిపోతోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు సాగు నీరు వస్తోందని, మహిళలకు ఇబ్బంది లేకుండా తాగునీరు వస్తోందని అన్నారు. కళాశాలలతో విద్యార్థులు సంతోషంగా ఉన్నారన్నారు. కొలువులతో యువకులు ఆనందంగా ఉంటే కొందరు ఓర్వడం లేదని వారికి నచ్చడం లేదని అన్నారు.

కేసీఆర్‌ను దింపాలి.. ఆగం చేయాలి

ఏదైనా చేసి కేసీఆర్‌ను దింపాలే, ఆగం జేయాలి, ఢిల్లీ చేతిలో తెలంగాణ పెట్టాలని చూస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన నాయకుడి చేతిలో తెలంగాణ పెడదామా? ఢిల్లీ గులాములా ఉండే సన్నాసుల చేతులో తెలంగాణ పెడతారో ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఒక కాలేజీ పెట్టాలన్నా ఢిల్లీని అడగాలన్నారు. గల్లీలో ఉండే లీడర్లు కావాలా? ఢిల్లీలో ఉండే వాళ్లు కావాలో? రేషం గల తెలంగాణ బిడ్డలు ఆలోచించాలన్నారు. గల్లీలో ఉండే వారే తమకు బాస్‌లని, ఢిల్లీలో లేరని అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో కాదు డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నంబరువన్‌గా మారిందన్నారు. దేశంలో సంవత్సరానికి 43 శాతం డాక్టర్లను తెలంగాణ అందిస్తోందని, కళాశాలలు, మెడికల్ కళాశాలలతో సామాన్య, మధ్యతరగతి పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. 2009లో సిరిసిల్ల ఆసుపత్రి బాగు చేయాలని పడిన కష్టం మర్చిపోయే రోజు వచ్చిందని, రాజన్న సిరిసిల్ల మెడికల్ కళాశాలతో వంద మంది డాక్టర్లు అందుబాటులోకి రాబోతున్నారని అన్నారు. కరీంనగర్, హైదరాబాద్ వెళ్లకుండా, క్యాన్సర్, గుండె, కాలేయం, ఏదైనా సిరిసిల్లలోనే నయం చేసుకునే రోజు ఎంతో దూరంలో లేదని, సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో 34 మెడికల్ కాలేజీలతో దేశంలోనే కేసీఆర్ ఒక చరిత్ర సృష్టించారన్నారు. దేశంలో తెలంగాణ మినహాయిస్తే 27 రాష్ట్రాల్లో సంవత్సరానికి 55 శాతం డాక్టర్ల ఉత్పత్తి జరిగితే తెలంగాణలో 43 శాతం జరుగుతుందని అన్నారు. లక్ష జనాభాకు 22 మంది డాక్టర్లు ఉన్నారన్నారు. నర్సింగ్, పారామెడికల్ కోర్సులు కూడా విద్యార్థులకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. తెలంగాణలో గతంలో ఉన్నవి ఐదు మెడికల్ కళాశాలలని, 66 ఏళ్లలో తెలంగాణలో పెట్టిన కాలేజీలు రెండు మాత్రమేనని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి భయపడి 2008లో నిజామాబాద్‌లో 2013లో అదిలాబాద్‌లో ఏర్పాటు చేశారని అన్నారు. 1846లో ఉస్మానియ మెడికల్ కాలేజీ, 1954లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత గాంధీ ఆసుపత్రి ఏర్పాటు చేశారన్నారు.





# తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, విమోచన పోరాటాన్ని పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, పోరాట యోధులు మరణించిన ప్రదేశాలను స్మృతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నుంచి పరకాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ లో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి పాల్గొన్నారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ నుంచి బైక్ ర్యాలీని మాజీ కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇంఛార్జ్‌గా ప్రకాశ్ జవదేకర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు తార్నాక చౌరస్తా నుంచి భారీగా బైక్ ర్యాలీ తో పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న బండ కార్తీక్ రెడ్డి. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్, తార్నాక, ఉప్పల్, భైరాన్పల్లి, ఖిలాషాపూర్, పరకాల వరకు బైక్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, యువ మోర్చా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రైల్వేలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని నార్త్ లాలాగూడలోని జడ్పీఈటీఐలోని సెమినార్ హాల్లో ఇంజనీర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సమాజ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర మరువలేనిదని పలువురు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు అన్నారు. గత శతాబ్ద కాలంగా దేశం అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తోందంటే దానికి కారణం వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఇంజినీర్ల దేనని ప్రశంసించారు. . సౌత్ సెంట్రల్ రైల్వే ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ నల్ల వెంకటేశ్వర్లు, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ రామకృష్ణ, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పీడీ మిశ్రా, చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజినీర్ సీహెచ్ఎస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాళేశ్వరం నేడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోందంటే అది కచ్చితంగా ఇంజినీర్ల గొప్పదనమేనని అన్నారు. సమాజ అభ్యున్నతిలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వారు చిత్తశుద్ధితో పనిచేస్తే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థ రూపొందించిన విశ్వేశ్వరయ్యను ఇంజినీర్లందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో అద్భుత పనితీరు కనబర్చిన ఇంజినీర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దీకొండ పద్మనాభం, ప్రధాన కార్యదర్శి లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అఖిలభారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించిన రోజు వేడుకలు

అంబర్ పేటబీ- సెప్టెంబర్ 15బీ( వాయిస్ టూ డే) అంబర్పేట్ నియోజకవర్గంలో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు . శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలభారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు స్వీట్లు పంచి పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత ఈ ఫార్మేషన్ డే ని స్కూల్ పిల్లల మధ్యలో చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నపిల్లలకి రక్షణ లేకుండా పోయిందని, వారికి స్కూళ్లలో మార్షల్ ఆర్ట్స్ ని నేర్పించాలని చెప్పారు. ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ మాట్లాడుతూ సెప్టెంబర్ 15 -1984లో ఈ యొక్క మహిళా కాంగ్రెస్ ఏర్పడింది .ఇందిరాగాంధీ మరియు సోనియా గాంధీ గారు మహిళలకు పెద్దపీట వేస్తూ ఒక ప్రత్యేకమైన మహిళ కాంగ్రెస్ సెల్ ని ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వరలక్ష్మి కల్పన అనిత ,హేమ ,నిర్మల, నూర్జ, ఫర్జానా, పరానా. ఫర్జానా మమత తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వికలాంగుల ఇండ్లకు స్వంత నిధులతో మరమ్మతులు

### పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజక వర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ లో కార్పొరేటర్ శిరీషా బాబురావుతో కలసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం 34 వ రోజు పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ లోని ఆంజనేయ నగర్, సేవలాల్ నగర్, రాఘవేంద్ర సొసైటీ పలు కాలనీలలో పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా పాదయాత్రలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి నెల నుండి వచ్చేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. వికలాంగుల కాలనీలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మత్తులు చేపడుతున్నామని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే తన సొంత నిధులతో వికలాంగుల ఇండ్ల పునర్నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 500 మంది లబ్ధిదారులకు నేడు ఇండ్లు అందజేస్తున్నామని వారికి కూడా విడతలుగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో రూ. 50 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అల్విన్ కాలనీ డివిజన్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పెండింగ్ వర్క్స్ లేకుండా పనులన్నీ పూర్తి చేసి డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. కార్యక్రమంలో జాన్, భాస్కర్, మౌలానా, ఇంతియాజ్, ధనుంజయ్, మహబూబ్, సుబ్బారావు, సురేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని లూటీ చేసే ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ: కాంపల్లి శ్రీనివాస్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వసంతాల వజ్రోత్సవాలలో భాగంగా ఈరోజు వారసిగూడ చౌరస్తాలో సాయుధ పోరాట వారోత్సవాలకు సంబంధించిన కటౌట్ ను ఆవిష్కరించారు సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది ప్రాణ త్యాగాలు చేసి నిరంకుశ నిజాంను తరిమికొట్టిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని బీజేపీ లూటీ చేసే ప్రయత్నాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రజలందరికి తెలిసిన కమ్యూనిస్టుల తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను కూడా బీజేపీ దోచుకుని హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించడం దుర్మార్గమన్నారు. నిజాం వ్యతరేక పోరాటానికి, హైదరాబాద్ విమోచనానికి బీజేపీ,ఆర్ఎస్ఎస్ లకు ఏమైనా సంబంధం ఉందా అని అయన ప్రశ్నించారు..? కేవలం బీజేపీ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని లాక్కునే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ప్రజలు తరమి కొడతారని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రషీద్, ఖదీర్, అలిముద్దీన్ , ఇంతియాజ్, జహంగీర్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.






## గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా గట్టు అనిల్ కుమార్

సోమాజిగూడ:- సెప్టెంబర్ 15బీ (వాయిస్ టూ డే) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా గట్టు అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమాజిగూడ లోని ఓ హోటల్లో జరిగిన కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు పెంటయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. సంఘాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో యువకుడైన అనిల్ గౌడ్ ను మించినట్లు చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటారని అని అనిల్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సంఘ బలోపేతానికి జిల్లా మండల గ్రామీణ స్థాయి వరకు కమిటీలు వేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సింగం సత్తయ్య గౌడ్.గానగాని సత్యనారాయణ గౌడ్, మేడగోని బుచ్చయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, గుడిశాల రమేష్ గౌడ్, కోడూరి పరుశురాం గౌడ్, కరబూజ తిరుపతి గౌడ్, గుడాల రాజేశం గౌడ్, బెల్లంకొండ దిలీప్ కుమార్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.




## ఓయూలో కొనసాగుతున్న కాంట్రాక్టు లెక్చరర్స్ నిరసన దీక్ష

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): సీఎం ఇచ్చిన హామీని వెంటనే అమలు పరిచి, తమని రెగ్యులరైజ్ చేయాలని, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కాంటాక్ట్ లెక్చర్లు గత కొన్ని రోజులుగా చాక్ డౌన్ పెన్ డౌన్ చేసి ఆర్ట్స్ కళాశాల బస్ స్టాప్ వద్ద నిరసనలు చేస్తున్నారు, దీనిలో భాగంగానే శుక్రవారం రోజు ర్యాలీ నిర్వహణ చేపట్టారు, ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోకుండా వ్యవహరించడం బాధాకరమని యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకులు అన్నారు. ఎలక్షన్ కోడ్ రాకముందే మాకు శుభవార్త అందించాలని ఆశపడుతున్నామన్నారు, లేనిపక్షంలో అన్ని యూనివర్సిటీల కాంటాక్ట్ లెక్చర్లను, విద్యార్థులను, ఎన్జీవోస్ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున తీవ్రఉదృతమైన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ రేష్మ రెడ్డి, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి రెడ్డి, వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉపేందర్ రావు, డాక్టర్ సత్యం, డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణయ్య,డా. రమేష్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి బాల మందిర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల చేయూత

అంబర్ పేట:- సెప్టెంబర్ 15బీ (వాయిస్ టూ డే) జ్యోతి బాల మందిర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇటీవల అంబర్ పేటలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పి. విశాలి, విజయ్ కుమార్ లు స్కూల్ ప్రిన్సిపల్ ఫ్రాన్స్వా చేతుల మీదుగా స్కూల్ లో పనిచేస్తున్న నలుగురు సబ్ స్టాప్ కు ఒక్కొక్కరికి 25 వేల చొప్పున లక్ష రూపాయలను అందజేసినట్లు పూర్వ విద్యార్థులు కృష్ణ కౌశిక్, వివి రత్నం, నాగేందర్ రెడ్డి చెప్పారు.




## బల్కంపేట అమ్మవారికి బోనం సమర్పించిన ఆకుల విజయ

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు, కర్ణాటక మహిళా మోర్చా ఇంచార్జ్ ఆకుల విజయ శుక్రవారం బల్కంపేట ఎల్లమ్మకు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక శాసన సభ్యులు రఘునందన్ రావు విచ్చేసారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మరియు రఘునందన్ రావు కూకట్ పల్లి లో బీజేపీ బలోపేతానికై పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మూసా పేట్ డివిజన్ అధ్యక్షులు పిట్ల మనోహర్, బేగంపేట్ బీజేపీ సీనియర్ నాయకులు ఆనంద్, ఫతేనగర్ కంటెస్ట్ కార్పొరేటర్ రఘు యాదవ్, కళ్యాణ్, గోవింద్, ఉమ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# థాయ్ లాండ్ ఉబాన్ రట్చతని విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందం ఉస్మానియా విశ్వవిద్యాలయ సందర్శన



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) యూబీయూ అధ్యక్షుడు డాక్టర్ చతినమ్ ప్రసిత్ పురిప్రేచ నేతృత్వంలోని 12 మంది సభ్యుల ప్రతినిధి బృందం.... ఓయూ ఉపకులపతి దండబోయిన రవీందర్ నేతృత్వంలోని ఓయూ బృందంతో భేటీ అయింది. యూబీయూ అధ్యక్షుడు మాట్లాడుతూ,తమది ఉత్తర థాయిలాండ్ కు చెందిన 33 ఏళ్ల ప్రభుత్వ విశ్వవిద్యాలయమని అన్నారు. అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలు, సదస్సులు, కార్యశాలలు, సమావేశాలు, పరిశోధనల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తమ విశ్వవిద్యాలయం అందించే కోర్సుల వివరాలను వెల్లడించిన ఆయన,అకడమిక్ సహకారంతో పాటు విద్యార్థుల పరస్పర మార్పిడి సహా తదితర అంశాలపై తమ ఆసక్తిని ఓయూ బృందానికి తెలిపారు. రెండు విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేయటం ద్వారా వచ్చే ఫలితాలని విద్యార్థులు, పరిశోధకులకు అందించాలని చెన్నై రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ మిస్టర్ నితిరూగి ఫోనెప్రసెర్ట్, మిస్టర్ మెంగ్కోల్ సివాలుక్ అన్నారు.

ఓయూ ఉపకులపతి రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలతో ఓయూ కలిసి పనిచేస్తుందని గుర్తు చేశారు. యూబీయూ తో కలిసి పనిచేసేందుకు సానుకూలత చూపిన ఆయన మరింత విస్తృత చర్చ తర్వాతా త్వరలోనే పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుందామని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సులు, మౌళిక వసతులు, పరిశోధనలు, ఓయూ చారిత్రక నేపథ్యాన్ని ఈ సందర్భంగా యూబీయూ ప్రతినిధి బృందానికి ఆచార్య రవిందర్ వివరించారు. ఈ సందర్భంగా విదేశీ విద్యార్థులకు అవసరమైన సమాచారం, అడ్మిషన్ల ప్రక్రియ, సౌకర్యాలు, ఉత్తమ పద్ధతులు, మౌళిక సదుపాయాలని ఓయూ ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ ఆచార్య ఎల్. శివరామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రతినిధి బృందంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మినారాయణ, ఆచార్య బి. రెడ్యానాయక్, ప్రొ, పి. సరితారెడ్డి, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, సీనియర్ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ సర్వేక్షన్ - 2023 సఫాయిమిత్ర సురక్ష " కార్యక్రమంలో ఉచిత హెల్త్ క్యాంప్ "

### ప్రారంభించిన మేయర్ – జక్కా వెంకట్ రెడ్డి

పిర్జాదిగూడ,సెప్టెంబర్15(వాయిస్ టుడే): పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సఫాయి మిత్ర సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్సిసి)బస్తీ దవఖానకు చెందిన వైద్యుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత హెల్ప్ క్యాంపును మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్ లో ఉచితంగా ప్రతి ఒక్కరికి షుగర్, పరీక్షలతో పాటు దగ్గు, జలుబు, జ్వరం, నొప్పులు మొదలైన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు రక్త పరీక్షలు అవసరమైన వారు తప్పనిసరిగా (యూపీహెచ్సిసి)బస్తి దవకాణను సంప్రదించవలసిందిగా సూచించారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అశ్రద్ధ వహించకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తిన తక్షణమే అందుకు తగిన పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, బచ్చా రాజు, అమర్ సింగ్, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ భార్గవి, డాక్టర్ హేమలత, సుజాత స్టాఫ్ నర్స్,చంద్రకళ, నరసింహ, ఎన్విరార్నమెంట్ ఇంజనీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు



మేడిపల్లి, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) : రాచకొండ కమిషనరెట్ పరిధిలో ని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయింది కేసు వివరాల్లోకి వెళితే 14/09/23 నాడు సాయంత్రం నాలుగు గంటలకు జెట్టి దేవరమ్మ వైఫ్ ఆఫ్ సాయిలు, 60 సంవత్సరాలు కులం మాల ఈమె రాఘవేంద్ర నగర్ నాచారంలో నివసిస్తూ ఉంటుంది. ఈమె సోదరి పేరు బొబ్బిలి నర్సమ్మ వైఫ్ ఆఫ్ వెంకటస్వామి లేట్, వయసు 55 సంవత్సరాలు వృత్తి లేబర్ పని చేస్తూ ఉంటుంది. బోడుప్పల్ రామ్ నగర్ కాలనీలో తన కొడుకుతో కలిసి ఉంటుంది. ఆమెకు చెవుడు ఉంది. 01/08/23 నాడు ఉదయం తొమ్మిది గంటలకు ఆమె ఎవరితో చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళి మళ్ళీ ఇంటికి తిరిగి రాలేదు అప్పటినుండి తెలిసిన ప్రదేశాలలో వెతికారు కానీ ఆమె ఆచూకీ దొరకలేదు ఆమె అక్క యగు జెట్టి దేవరమ్మ, మేడిపల్లి పోలీసులను ఆశ్రయించి తప్పకుండా అవసరమైన చర్యలు తీసుకోమ్మని పోలీసులను కోరింది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.





## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

### ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): చర్లపల్లి డివిజన్ చిన్న చర్లపల్లికి చెందిన విజయ్ గత బుధవారం యాక్సిడెంట్ అయ్యి కుడికాలు విరగడంతో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు BRS పార్టీ చర్లపల్లి డివిజన్ నాయకుడు నరసింహ ముదిరాజ్ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి BRS నాయకులు నరసింహ ముదిరాజ్, పాండు ,భూపాల్ ,గోవిందరాజు గౌడ్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

## 21న మున్నూరు కాపు సింహ గర్జనకు అత్యధికంగా తరలివచ్చి జయప్రదం చేయండి

### గోడ పత్రికను ఆవిష్కరించిన డాక్టర్ కొండ దేవయ్య పటేల్

కూకట్ పల్లిబీసెప్టెంబర్ 15(వాయిస్ టుడే) ఈ నెల 21 న బిచ్కుంద మార్కెట్ కమిటీలో జరగబోయే జుక్కల్ నియోజకవర్గ మున్నూరు కాపు సింహ గర్జన కార్యక్రమాన్ని జుక్కల్ నియోజకవర్గ పెద్దల సమక్షంలో రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ చేతుల మీదుగా గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధంగా కుల ఐక్యతను చాటి మన హక్కులు సాదించుకుందామని అన్నారు. మన స్వర్గీయ జననేత నాల్చేర్ శ్రీహరిని గుర్తు చేసుకుని మన కుల బంధువులకు పెద్ద దిక్కుగా ఉండేవారని వారితోఉన్న ఆత్మీయతను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎపెక్స్ కమిటీ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, రాజకీయ విశ్లేషకులు విట్టల్ పటేల్, నీటిపారుదుల శాఖ చైర్మన్ వి ప్రకాష్ పటేల్, మున్నూరు కాపు సంఘం మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు పటేల్, వినయ్ కుమార్ పటేల్, ఊగే శీను పటేల్, యంజాల పద్మయ్య పటేల్ వారిని కూడా మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు., ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, ఊగే శీను, యంజాల పద్మయ్య, జుక్కల్ నియోజకవర్గ కుల సోదరులు బండివార్ విజయ్, నాల్చేర్ బాలాజీ, పాకలి విజయ్, గుండా మొగులయ్య, గడ్డం అరవింద్, కొండ గంగాధర్, కల్లూరు నరహరి, పత్తి రమేష్ పాకలి శ్రీనివాస్ ఉన్నారు.





## సికింద్రాబాద్ నుండి పరకాల అమరధామం వరకు బిజెపి బైక్ ర్యాలీ

వరంగల్ జిల్లా బ్యూరో: తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నుండి పరకాల అమరధాం వరకు చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమం వరంగల్ కు చేరుకోగా బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వారి క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి కిషన్ రెడ్డి కి స్వాగతం పలికడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ తెలంగాణలో విమోచన దినం ఉత్సవాలు జరపనందుకు కేసీఆర్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో విమోచన దినం జరపాలని డిమాండ్ చేసిన విషయం గుర్తులేదా కెసిఆర్ అని ప్రశ్నించారు. నాడు తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ ఏ విధంగా అయితే పోరాడారో, మళ్లీ తెలంగాణలోని ఈ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా కోసం ప్రజలంతా కదిలి రావాలని కోరారు. స్వాతంత్ర్య వీరుల చరిత్రను కనుమరుగు చేసి, కేసీఆర్ తమ కుటుంబ చరిత్రను రాబోయే తరాలకు అందించాలనే కుట్రలో భాగంగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం లేదని అన్నారు.

బిజెపి అధికారంలోకి రావడం తథ్యం. కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పేకలించడం తథ్యం. సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చడం తథ్యం అని అన్నారు. 1400 మంది వీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, బిజెపి అధికారంలోకి రాగానే అమరవీరుల కుటుంబాలను భారతీయ జనతా పార్టీ ఆదుకుంటుందని, కేసీఆర్ అవినీతి, గడీల, కుటుంబ పాలనను బద్దలు కొట్టేందుకు, అమరవీరుల త్యాగాలకు గుర్తింపుని తీసుకొచ్చేందుకు, మా రాష్ట్ర అధ్యక్షులు హైదరాబాదు నుండి పరకాల లోని అమరధామం వరకు చేస్తున్న ఈ బైక్ ర్యాలీ కెసిఆర్ కళ్ళు తెరిచేలా చేస్తుందని అన్నారు. అనంతరం ర్యాలీగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తో కలిసి పరకాల లోని అమరధామం చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## హబ్సిగూడలో రోడ్డు ప్రమాదం ఒకరి మృతి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) కే.వెంకటేశ్వర్లు, పి.కోటేశ్వర శర్మ అనే ఇద్దరు వ్యక్తులు స్కూటీ పై మేడిపల్లి నుండి చిక్కడపల్లి వైపు ప్రయాణిస్తున్న సమయంలో హబ్సిగూడ ఎక్స్ రోడ్ ప్రాంతంలో స్కూటీ వెనుక వైపు బాగాన గూడ్స్ క్యారియర్ వెహికల్ డ్రైవర్ ఎండి షఫీయుద్దీన్ వెహికల్ ని నిర్లక్ష్యంగా, అతివేగంగా నడుపుతూ స్కూటీ కి తగలడం వలన స్కూటీపై ఉన్న వ్యక్తులు ఎగిరి కింద పడి కే.వెంకటేశ్వర్లు 61 సం. వయస్సు కలిగిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మరియు కోటేశ్వరశర్మ గాయాలతో ఆసుపత్రి పాలయ్యారనీ ఓయూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవి తెలిపారు.

## వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఫ్లాష్ మాబ్ కార్యక్రమాలు..!

**ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం**

**ఎం.జీ.ఎం. జంక్షన్, అంబేద్కర్ చౌరస్తా ప్రాంతాల్లో ఫ్లాష్ మాబ్**





గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ ఇన్సియేటివ్ కార్యక్రమం లో భాగంగా ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమం లో "జాయిన్ ది ఫైట్ ఫర్ గార్బేజ్ ఫ్రీ సిటీస్" అంశంల పై జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యం లో నగర పరిధిలోని వరంగల్ ప్రాంతంలోని ఎం.జీ.ఎం. కూడలి, హన్మకొండ లోని అంబేద్కర్ జంక్షన్ ప్రాంతంలో ఫ్లాష్ మాబ్ కార్యక్రమాల నిర్వహణ జరిగింది. కార్యక్రమ నిర్వహణలో భాగంగా చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ, ఎం.జీ.ఎం. వొకేషనల్ కళాశాల, ఎల్.బి.కళాశాలకు చెందిన ఎన్.సి.సి. విద్యార్థిని, విద్యార్థులు ర్యాలీగా హాజరై ఫ్లాష్ మాబ్ లో పాల్గొని నృత్యాలు చేశారు.

ఈ సందర్భం గా బల్దియా సి.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్ మాట్లాడుతూ ఈ నెల 17(ఆదివారం)న మెట్టు గుట్ట పై గల రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమం పట్ల ప్రజలలో అవగాహన కలిగించడానికి ఫ్లాష్ మాబ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నగర పరిధిలోని యువతి, యువకులు ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈ.ఈ. సంజయ్ కుమార్, సూపరిండెంట్ దేవేందర్, ఎస్.ఐ.లు శ్యామ్ రాజ్, వెంకన్న, గోల్కొండ శ్రీను, భీమయ్య, అనిల్ తో పాటు సిబ్బంది స్వర్జన్ రాజు, అనిల్, గౌతమి, ధనలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ డి.పి.ఆర్వోగా అదనపు బాధ్యతల్లో బల్దియా పి.ఆర్వో...!



గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టిన వరంగల్ మహా నగర పాలక సంస్థ పీఆర్వో ఎండి ఆయుబ్ అలీ. ఈ మేరకు శుక్రవారం స్పెషల్ కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాదు ఉత్తర్యులు అనుసరించి డి.పి.ఆర్.ఓ. వరంగల్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు.



## ప్రజా సమస్య వద్దకే ఎమ్మెల్యే

### 37వ డివిజన్ సందర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని...

వరంగల్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే) : వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి మునుపెన్నడూ తూర్పు నియోజకవర్గంలో జరగని,చూడని విధంగా డివిజన్ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా నేడు 37వ డివిజన్లోని ముదిరాజ్ వాడలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ తో కలిసి అన్ని శాఖల అధికారులతో గల్లీ గల్లీకి తిరుగుతూ ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను నోట్ చేసుకొని పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. పూర్తి అయ్యిన పూర్తి కావలసిన సీసీ రోడ్లు డ్రైనేజీలు పరిశీలిస్తూ,పెన్షన్స్ రాని వారి వివరాలను సేకరిస్తూ వాడవాడన ఎమ్మెల్యే కలియతిరిగారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న పలువురు అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. డ్రైనేజీలలో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వసతులపై అధ్యాపకులు అడిగి తెలుసుకొని మధ్యాహ్న భోజనాన ఏర్పాట్లని పరిశీలించారు. వాడలోని ప్రజలు తెలిపిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పెన్షన్ తీసుకుంటున్న అవ్వలు,కేసీఆర్ సంక్షేమం, నరేందర్ అభివృద్ధి ఫలాలు పొందిన పలువురు ఎమ్మెల్యే కు వారి దీవెనెలను అందజేసారు. తదనంతరం యాదవవాడ సందర్శనకు కదిలారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాలు

**30, 49వ డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం బల్దియా పరిధి లోని 30వ డివిజన్ పరిధి ఏసియన్ మాల్ ప్రాంతం లోగల సాయి కాలనీలో, 49వ డివిజన్ ప్రాంతం లో గల ఎఫ్.సి.ఐ. కాలనీ ప్రాంతాల్లో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులు పూర్తి అయిన నేపథ్యం లో బిల్లుల చెల్లింపు కోసం పరిశీలించారు. ఈ సందర్భం గా బంధం చెరువు లో గణేష్ నిమజ్జన పనులకు సంబంధించిన అంచనాలు వెంటనే పూర్తి చేయాలని, ఎఫ్.సి.ఐ. కాలనీ పార్కులో గల వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరణ చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని డి.ఈ.ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి.ఈ. సంతోష్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులపై ప్రత్యేక నిఘా

## పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

గోదావరిఖని, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారుల సమావేశం రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలంగాణ, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర పోలీసు అధికారులు నిర్ణయించారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెన్కో కాన్ఫరెన్స్ హాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర చతిస్గడ్, తెలంగాణా రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారుల (గడ్చిరోలి, బీజాపూర్ తెలంగాణ వివిధ జిల్లాల పోలీసు అధికారులు) సమన్వయ సమావేశం, మరియు అంతర్ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల మీటింగ్ నిర్వహించారు. ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., (డిఐజి) గారు అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా డిఐజి, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి మూడు రాష్ట్రాల పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... త్వరలో తెలంగాణ రాష్ట్రం లో




జరుగబోయే ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ల సరిహద్దులో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయటం తో పాటు మద్యం, డబ్బు ఇతర ఇల్లీగల్ కు సంబందించి అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలతో పాటు,సరిహద్దు గుండా అక్రమ మద్యం, మహారాష్ట్ర దేశీదారు, గంజాయి మొదలైన వాటి రవాణా నియంత్రించడం మరియు ఎలా నియంత్రించాలి, నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పనిచేయాలని, అలాగే మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, NBW వారెంట్స్ల విషయంలో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని డీఐజి, రామగుండం సిపి రాజేశ్వరి కోరారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ ములుగు ఎస్పీ గౌస్ ఆలం, కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీ కే సురేష్ కుమార్, వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పి రవీందర్, మంచిర్యాల్ సుధీర్ సుధీర్ ఆర్ కేకెన్ ములుగు ఓఎస్డి అశోక్ కుమార్, ఎస్పీ బీజాపూర్,, అడిషనల్ ఎస్పీ బీజాపూర్,, ఎస్పీ గడ్చిరోలి, డిఎస్పీ సిరోంచ, ఏసీపి హుజరాబాద్ జీవన్ రెడ్డి, భూపాలపల్లి కాటారం డిఎస్పీలు ఏ రాములు, జి రామ్మోహన్ రెడ్డి , మరియు మూడు రాష్ట్రాలకు చెందిన డీఎస్పీలు, సిఐలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్!



గోదావరిఖని, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లవజ్జుల వంశీ తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షులు విజయనంద్ ల తల్లి అనసూయదేవి ఇటీవల మరణించడంతో శుక్రవారం వారిని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు.

## భద్రాద్రి జిల్లాలో టెట్ పరీక్ష ప్రశాంతం: కలెక్టర్ ప్రియాంక



భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 15. (వాయిస్ టు డే ) ఉపాధ్యాయ అర్హతకు శుక్రవారం నిర్వహించిన టెట్ పరీక్ష భద్రాద్రి జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. జిల్లాలో పలు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసేరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొదటి పేపర్ కు 8,717 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 7,307 మంది హాజరై, 1,410 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. అలాగే రెండో పేపర్ కు 6,661 మంది హాజరుకావాల్సి ఉండగా 6131 మంది హాజరై, 530 మంది గైర్హాజరయినట్లు చెప్పారు. పరీక్ష సజావుగా, సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతంగా నిర్వహించుటలో భాగస్వాములైన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతంగా వ్రాయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణ కు గాను మొదటి పేపర్ కు 37 కేంద్రాలు, రెండో పేపర్ కు 29 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.




## 17న జరిగే విజయభేరి సభను విజయవంతం చేయండి

### టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి నందు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ.. ఈ నెల 17 ఆదివారం హైద్రాబాదు తుక్కుగూడలో జరుగు విజయభేరి సభను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి ఆద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారని, ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ప్రతి ఒక్క నియోజకవర్గం నుండి ప్రతి పట్టణ,మండల, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్ టియుసి నాయకులు, మహిళ నాయకురాళ్ళు, కాంగ్రెస్ అనుబంధ సంస్థలు తుక్కుగుడ విజయభేరి సభకు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి,మైనార్టీ పట్టణ అధ్యక్షురాలు జేరిన కలిపాక సత్యనారాయణ,పట్టణ అధ్యక్షురాలు వాలి,మాలోత్ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్,నాగేందర్, చంద్రకళా తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసీని ప్రారంభించిన తక్కెళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట(వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బస్ స్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జమ్మికుంట ఫార్మసీనీ చైర్మన్ తక్కెళ్ళపల్లి.రాజేశ్వర్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని శ్రీనివాస్, ప్రశాంత్ మరియు నాయకులు పర్లపల్లి.రమేష్, గజ్జల.క్రాంతి తదితర నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ కార్యక్రమంపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంకకు అభినందనలు

## పరిశీలకురాలు బాలమాయాదేవి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 15. (వాయిస్ టుడే): అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఓటరు జాబితా పరిశీలకులు బి. బాలమాయదేవి తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశం లో నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన ఓటర్ల తొలగింపు, స్వీప్ కార్యక్రమాలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం. జిల్లాలో 8,65,891 మంది ఓటర్లున్నారని, ఆగష్టు 21, 2023న ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 928983 మంది ఉన్నట్లు చెప్పారు. 2018 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 63,092 మంది నూతనంగా ఓటుహక్కు పొందినట్లు చెప్పారు. ఓటు పై వచ్చిన అభ్యంతరాల్లో ఇప్పటి వరకు 28 వేలు విచారణ పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు



తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో గుర్తించిన 9,522 వైకల్యం ఉన్న ఓటర్లను మార్కింగ్ చేసినట్లు చెప్పారు. కొండరెడ్డి కుటుంబాలు 1045 ఉన్నాయని, వారిలో 692 మందికి 18 సంవత్సరాలు నిండగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టి నూతన ఓటర్లుగా నమోదు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 18-19 సంవత్సరాలు వయస్సున్న 15,331 మందిని గుర్తించి నూతన ఓటర్లుగా నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక చేపట్టిన కార్యక్రమాలపై ఓటరు జాబితా పరిశీలకురాలు అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో జనవరి 2023 నాటికి 9,28,941 మందికి ఎన్నికల గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. నూతనంగా నమోదైన 53470 మందికి గుర్తింపు కార్డులు జారీకి వర్క్ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. ఇచ్చినట్లుఎన్నికల గుర్తింపు కార్డులు పోస్టల్ ద్వారా వారి ఇంటికే పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగింపుకు ఆగష్టు 26, 27 సెప్టెంబర్ 2,3 తేదీల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓలు శిరీష, మంగిలాల్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కాశయ్య, అన్ని మండలాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఇల్లు కూల్చివేత

వరంగల్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే): శంభునిపేటలోని ఇమాంపూర్లో గల పాత ఇంటిని అడ్డాగా చేసుకొని కొందరు యువకులు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మద్యం, గంజాయి సేవిస్తూ మత్తులో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సీఐ సురేష్ గౌడ్ వెంటనే స్పందించి శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో ఆ పాత ఇంటిని కూల్చి వేయించారు. ఈ సందర్భంగ స్థానికులు మరియు కాలనీ వాసులు మిల్స్ కాలనీ సీఐ ను కృతజ్ఞత తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం...!

పెద్దపెల్లి జిల్లా: సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) గోదావరిఖని. బ్రాహ్మణపల్లి మరిపల్లి లంబాడితండా పాఠశాలల విద్యార్థినివిద్యార్థులను విహారయాత్రగా తన సొంత ఖర్చులతో బుగ్గ రామస్వామి దేవాలయం తీసికెళ్లడమే కాకుండా పి ల్లలకు, టీచర్లకు భోజసౌకర్యం కల్పించి పిల్లలకు చక్కగా భోధించే టీచర్లకు సన్మానం చేయడం, మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరిపల్లి ప్రధానోపాధ్యాయులు పోలుసాని శ్రీనివాసరావు ను సన్మానించి అభినందించడం జరిగింది.ఇంత చక్కటి పిల్లలపై స్ఫూర్తి కలిగిన బ్రాహ్మణ పల్లి సర్పంచ్ బండారి ప్రవీణ్ కుమార్ టీచర్లు మరియు అంతర్గాన్ SI సంతోషకుమార్ MPO సమ్మిరెడ్డి సోమనపల్లి సర్పంచ్ సతీష్ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజమణి శ్రీనివాసరావు ఆంజనేయులు anthergaon SI సంతోష్ కూమర్ MPO సమ్మీరెడ్డి, సోమనపల్లి సర్పంచ్ సతీష్ టీచర్లు లక్ష్మణ్, మాధవి, సుజాత, సావిత్రి, రఘుపతిరావు జ్యోతి, అమృత మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు




## రాష్ట్రంలోని బలమైన రాజకీయ శక్తి బీఆర్ఎస్!

### మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని బలమైన రాజకీయ శక్తి టిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రంలో మళ్లీ గెలిచేది టిఆర్ఎస్ పార్టీ అని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని విశ్వం కమ్యూనిటీ హాల్ లో మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ కత్తెర మల్ల రమేష్ తో పాటు రమేష్ నగర్ యూత్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ల మీసాల రమేష్ మీసాల సతీష్ రవికిరణ్ నీలం రాజు బండారి శ్యాం బండారి ప్రవీన్ చెలమల స్వరూప రాణి తాడబోయిన శ్యామల మాదేసి స్వప్న తో పాటు 100 మంది బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని రాష్ట్ర మంత్రి కోప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాహిత సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర హ్యాట్రిక్ సీఎంగా కావడం ఖాయమని వారు అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు గులాబీ పార్టీలో చేరుతున్నారని చెప్పారు.ద



## ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించిన మేయర్ బంగి అనిల్ కుమార్...!

గోదావరిఖని, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి మేయర్ బంగి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నాగేశ్వర్, ఇ ఇ సుచరణ్ , డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు ,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు నివాస స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

### టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ

ఖమ్మం, సెప్టెంబర్ 15 (వాయిస్ టు డే ) ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నాయని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ ఆరోపించారు. అనారోగ్యం బారీనపడి అనేక మంది ఇబ్బందులు పడుతున్న, ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం.. శోచనీయమన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం స్థానిక డిపిఆర్సి భవన్లో అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సమావేశం లో విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరోనా సమయంలో 200 మంది జర్నలిస్టులు మృతి చెందారని, ఆ తర్వాత కూడా వృత్తి పరమైన ఒత్తిడికి లోనై ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణం అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలనీ డిమాండ్ చేసేరు. ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలాలు మంజూరు చేయాలని విరహత్ డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ తదితరులు మాట్లాడారు. వివిధ ఛానెళ్లు, పత్రికలకు చెందిన 100 మంది జర్నలిస్ట్ లు టియుడబ్ల్యూజె (ఐజేయు)లో చేరారు. వారందరిని రాష్ట్ర కార్యదర్శి విరహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ సభ్యత్వం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హెచ్జేయు అధ్యక్షులు శివశంకర్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, ఎస్కె ఖాదర్, ఖదీర్, జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు సివిఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

వాయిస్ టుడే (రాయికల్ పట్టణం) రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం నుండి ఓటర్ నమోదు అవగాహన ర్యాలీ ని శాసనసభ్యులు సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యం లో ఓటు హక్కే ఆయుధం అని,18 సం, రాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటు హక్కు కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ మోర హన్మండ్లు, కమీషనర్ గంగుల సంతోష్, కుమార్ కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్ అక్బర్

### -కె.వి. అబ్దుల్ నాజర్

హైదరాబాద్: పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా అక్బర్ ట్రావెల్స్ మారిందని ఆ కంపెనీ సీఎండీ కె.వి. అబ్దుల్ నాజర్ తెలిపారు. రాష్ట్రాల్లో పర్యాటకరంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న క్రమంలో హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాజర్ మాట్లాడుతూ సబ్ ఏజెంట్లు, ఎయిర్ లైన్స్ సహకారం, పరస్పర నమ్మకమే తమ అభివృద్ధికి కారణమని తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ ట్రావెల్స్ కంపెనీ జనరల్ మేనేజర్ అనితా సింగ్, హెచార్ హెడ్ శ్రుతి, సీఎఫ్ఎ ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో అలరించారు. లక్కీ డ్రా రాజేంద్ర, అక్బర్ ట్రావెల్స్. కామ్ సీఈవో నిఖిల్ హాజరయ్యారు.

## అంగన్వాడీ సమ్మెను ఉధృతం చేయాలి

### ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నేతలు నరాటి, ఏజే

కొత్తగూడెం/సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) : కనీస వేతనాలు, క్రమబద్ధీకరణ, చట్టపరమైన హక్కుల అమలుకోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె, ఆందోళనా కార్యక్రమాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఏజే రమేష్ అన్నారు. స్థానిక శేషగిభవన్ నందు శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా నాయకులు, అనుబంధ అంగన్వాడీ అసోసియేషన్ల ఉమ్మడి సమావేశం గొనె మణి, వెంకటమ్మ, అరుణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సమ్మెని నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితిలో ఉద్యమాల ఉధృతిని పెంచి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేయాలన్నారు. క్రమబద్ధీకరణ, కనీస వేతనాలు చట్టబద్ధమైనవని వీటిని అమలుచేయకుండా ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. డిమాండ్లు పరిష్కరించకుండా కేంద్రాలను స్వాధీనం చేసుకునేందుకు దాడులకు పూనుకోవడమేంటని ప్రశ్నించారు. అనంతరం ఆందోళనా కార్యక్రమాల కార్యాచరణని ప్రకటించారు. 16న పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ముట్టడించనున్నట్లు అదేవిధంగా సెప్టెంబర్ 17న గ్రామపంచాయతీ, మున్సిపల్ పాలక మండలి సభ్యులు, మదర్స్ కమిటీలకు సామూహిక వినతి పాత్రలు అందించాలి నిర్ణయించారు. 18న వియకచవితి పండుగ రోజా నిరసన దీక్షల శిభిరాన్ని యధాతందంగా కొనసాగించాలని, 19న అన్ని మండల కేంద్రాల్లో రాజకీయ పక్షాలు, సామాజిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మద్దతు కూడగట్టాలని, అదేవిదంగా 20న ఎమ్మెల్యేల ఇండ్లు, క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని సమావేశం తీర్మానించింది. అంగన్వాడీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలనీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ల నాయకులు గొనె మణి, రెడ్డి అరుణ, భూక్యా లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ సమావేశానికి సహచర ఎంపీలతో కలిసి హాజరయ్యారు. బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రగతిభవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభమై,కొనసాగుతున్నది.ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో పార్టీ పోషించాల్సిన పాత్ర గురించి కేసీఆర్ ఎంపీలకు మార్గనిర్దేశనం చేస్తున్నారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర తన సహచర ఎంపీలతో కలిసి హాజరయ్యారు.

## సిరిసిల్ల వర్చువల్ మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

ముస్తాబాద్ సెప్టెంబర్ .15 (వాయిస్ టుడే ప్రతినిధి ) ముస్తాబాద్ మండల కేంద్రంలో.నుండి బిఆర్ఎస్. నాయకులు కార్యకర్తలతో.అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ నేతలు మండల ప్రజలు మెడికల్ కాలేజ్ కృతజ్ఞత సభను విజయవంతం చేయడానికి తరలి వెళ్లిన ముస్తాబాద్.బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు సిరిసిల్లలోని మెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవానికి భారీ సంఖ్యలో మండలాల.నుండి తరలి వెళ్లారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్లు నిధులు నియమంకాలు చెప్పిన మాటను ప్రకారం.చేసి చూపిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలో 9 జిల్లాలో మెడికల్ కాలేజీలో ప్రారంభిస్తూ విద్య వైద్యం పెద్దపీట వేస్తూ సంవత్సరానికి తెలంగాణలో పదివేల మంది వైద్య విద్యార్థులను తయారు చేస్తున్న సీఎం కేసీఆర్ అని అన్నారు సిరిసిల్ల ను మంత్రి కేటీఆర్ విద్యా వైద్య పారిశ్రామిక అద్భుతంగా అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న మంత్రి కేటీఆర్ కు సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల తరపున ప్రాంత వైద్య విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి కోఆప్షన్ సర్వర్ పాషా కొండ శ్రీనివాస్ యువజన నాయకులు మెంగాని మనోహర్ కోడె శ్రీనివాస్. ఎంపిటిసి కంచం మంజుల నర్సింలు మహిళా నాయకులు బాలలక్ష్మి నవీన నందు గూడూరు భరత్ అన్వర్ నందు రావు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు



## అంగన్ వాడి దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలో అంగన్ వాడిల నిరవధిక సమ్మె ఐదవ రోజు కు చేరుకుంది. సమ్మె శిభిరానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి మద్దతు తెలుపారు. అంగన్ వాడి ల జీతాల పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని వారి డిమాండ్‌లు నెరవేర్చాలని ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రావు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి ,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్ ,ఏద్దండి దివాకర్, గుర్రం మహేందర్, మాజీ ఎంపిటిసి గంగారెడ్డి, బత్తిని భూమయ్య, నరసింహారెడ్డి, మండ రమేష్, జక్కుల సాగర్, అశోక్, శంకర్, లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజశేఖర్ ,రమేష్ ,రాజేందర ,కటకం మధు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.ర

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ఎనుగంటి మహేందర్ కు ఎంబిబిఎస్ చదువుల నిమిత్తం కొరకు జగిత్యాల జిల్లా సహాయక బృందం తరపున సాల్వతో సత్కరించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు సభ్యులు కాశిరెడ్డి మారుతిరెడ్డి, గంగుల శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపెల్లి మహర్షి, హరీష్, రావు రాజేశ్వర్ రావు, సుధీర్ రెడ్డి జగన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు






## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎంఆర్ గార్డెన్స్‌లో పత్రికా సమావేశం

ముస్తాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ఆదివారం రోజున రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయ భేరి సభను విజయవంతం చేయవలసిందిగా మండల ప్రజలను కోరారు. తెలంగాణ తల్లిగా పిలుచుకునే సోనియమ్మ మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సహా పలు రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్యమంత్రి అతిథులుగా సభకు హాజరవుతున్నారు. ఈ సభను అడ్డుకోవడానికి బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఎన్నో కుట్రలు పన్నాయి అన్నారు ఆఖరికి భూమి కూడా ఇవ్వని పరిస్థితుల్లో అక్కడి రైతులు స్వచ్ఛందంగా మా భూమి తీసుకోండి అని అనడం కాంగ్రెస్ పార్టీ విజయానికి తొలి మెట్టు అన్నారు

అలాగే ఆ సభలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత అమలు చేయబోయే ఐదు గ్యారెంటీ పథకాలను తెలంగాణ ప్రదాత తల్లి సోనియా గాంధీ మాటల్లో తెలంగాణ సమాజం వినబడుతుంది అన్నారు కావున మండలంలోని ప్రజలు రైతులు నిరుద్యోగులు కార్మికులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. అలాగే ఈరోజు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన కృతజ్ఞత సభ వారి అవివేకానికి నిదర్శనం అన్నారు అక్కడ టెట్ పరీక్ష రాస్తున్న వారికి సౌండ్ పొల్యూషన్ ద్వారా ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు ఇంగిత జ్ఞానం లేకుండా కలెక్టర్ ఎస్పీ సభకు అనుమతి ఎలా ఇచ్చారు అర్థం కావడం లేదు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిర్యాలకార్ శ్రీనివాస్ ఎంపిటిసిలు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ దుబ్బాక స్వేచ్ఛ రాజు మండల ఎస్సీ సెల్ బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు శీల ప్రశాంత్ చికోడు నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ గన్నే బాను రెడ్డి ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి సీనియర్ నాయకులు వెలుముల రామిరెడ్డి ఆరుట్ల మహేష్ రెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్ దీకొండ దశరథం కొమురయ్య మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ మిడిదొడ్డి భాను మామిండ్ల ఆంజనేయులు మెరుగు శివ గౌడ్ పోతారం వంశి గౌడ్ నవీన్ కుమార్ కళ్యాణ్ మారుతి సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడిల సమ్మెకు డిఎస్పి మద్దతు

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన అంగన్ వాడి ఆయా పందిరి నర్సు మరణించగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంగన్ వాడి సమ్మె ప్రాగణం వద్దఆమె చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతు అంగన్ వాడి ఉపాధ్యాయుల ఆయాల,న్యాయబద్ధమైన హక్కులను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల వారి శాంతియుత రాజ్యాంగ బద్ధ ఉద్యమాలకు మద్దతుగా నిలుస్తామని,రామాజీ పేట ఆయా ఆమె ఉద్యోగం పోతుందని అవేదన తో మనోవేదన కు గురి అయ్యి మరణించి నది అని వారి కుటుంబానికి ప్రభుత్వం ఇరువై లక్షల ఎక్స్ గ్రేసియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేపు జీవన్,స్వామి,నలువాల రాము అశ్రాప్, ప్రణయ్ చైతన్య తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులను సస్పెండ్ చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారు?

**మున్సిపల్ అధికారులకు పైడిపల్లి రాజు సూటి ప్రశ్న.**

**వెంటనే బాధ్యులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి లేకుంటే ఉద్యమిస్తాం.**

**అక్రమ ఇంటి నెంబర్లపై మేయర్ నగరప్రజలకుసమాధానం చెప్పాలి: సిపిఐ**

కరీంనగర్ 15(వాయిస్ టుడే)కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని వల్లం పహాడ్ రెండో డివిజన్లో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబరు ఇవ్వడం చూస్తుంటే నగరపాలక సంస్థ ఎంత అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో అర్థం అవుతుందని దీనికి నగర మేయర్ బాధ్యత వహించాలని, అక్రమాలకు పాల్పడే అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయం లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని అవినీతి అధికారులకు ఏమాత్రం భయం లేకుండా పోయిందని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఇంత జరుగుతున్న మేయర్ పట్టించుకోకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు వస్తున్నాయని, మేయర్ తక్షణమే ఈ ఇంటి నెంబర్ల అవకతలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ఆరోపించారు. సర్వేనెంబర్ 81 లో రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఎలాంటి నాలా కన్వెన్షన్, లేఅవుట్ అనుమతులు లేకుండా ఖాళీ స్థలంలో ఇల్లు ఉన్నట్టు ఇంటి నెంబర్ ఇచ్చిన అధికారులపై ఈరోజు వరకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. టౌన్ ప్లానింగ్,రెవెన్యూ అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికి ఇంటి నెంబర్ కావాలంటే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకునే అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారికి మాత్రం 100 నంబర్లు కేటాయించడం చూస్తుంటే నగరపాలక సంస్థలో ఇంకా ఎన్ని ప్రాంతాల్లో ఈ విధంగా జరిగి ఉంటుందోనని అనుమానాలు వస్తున్నాయన్నారు. కరీంనగర్ నగర శివారు కాలనీలో అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తే ఇంకా ఇలాంటి సంఘటనలు బయటికి వస్తాయని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ మేయర్, కమిషనర్ ఖాళీ స్థలాల నంబర్లపై దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో హెచ్చరించారు.



# భారత దేశ వైద్యరంగ చరిత్రలోనే విప్లవాన్ని సృష్టిస్తున్న తెలంగాణ రాష్ట్రం

**ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు**

**ప్రతి ఏటా పదివేల మంది వైద్యులు**




కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ, వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రతియేటా పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్నిసృష్టిస్తూ దేశానికే దిక్సూచిగా. తెలంగాణ వైద్య, ఆరోగ్యం నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు అన్నారు. శుక్రవారం వర్చువల్ పద్ధతి ద్వారా ప్రగతి భవన్ నుండి ముఖ్యమంత్రి కామారెడ్డి, కరీంనగర్ ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం...జిల్లాల్లో ఒకేసారి 9 మెడికల్ కళాశాలలు ప్రారంభించారు. ఏ సందర్భంగా మాట్లాడుతూ . ఒకే సారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘట్టమని అన్నారు. ఎన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నా ఈ కార్యక్రమం చాలా ఆత్మ సంతృప్తి నిచ్చిందని అన్నారు. పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితుల నుండి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటు నేడు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. గతంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే. నేడు 26కు చేరాయని, వచ్చే విద్యా సంవత్సరానికి మరో 8 కాలేజీలు ప్రారంభించుకోబోతున్నా మన్నారు. 2014లో 2850 మెడికల్ సీట్లు ఉంటే నేడు 8515 సీట్లకు పెరిగాయని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న వైద్య కళాశాలలో 85 శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకె అని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి సంవత్సరం ప్రయివేటు, ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా 10 వేల మంది డాక్టర్లను ఉత్పత్తి చేయబోతున్నామని, ఇది దేశంలో 43 శాతమని అన్నారు. మనిషి రోగ నిరోధక శక్తి కలిగి ఆరోగ్యంగా ఉండాలంటే తెల్ల రక్త కణాలు ఏ విధంగా పని చేస్తాయో తెలంగాణ ఉత్పత్తి చేయబోయే తెల్ల కోట్ డాక్టర్లు రాష్ట్రానికే కాదు దేశ ఆరోగ్య వ్యవస్థను కూడా కాపాడుతారని కేసీఆర్ అన్నారు. ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని, ఆ స్ఫూర్తితో మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వరంగల్‌లో అద్భుతమైన సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని హైదరాబాద్‌కు నలువైపులా టిమ్స్ నిర్మిస్తున్నామన్నారు. ఆస్పత్రుల్లో పడకల సంఖ్య 50 వేలకు చేరుకోబోతోందని ఈ సందర్భంగా



వైద్యారోగ్య శాఖను అభినందిస్తున్నాను అని కేసీఆర్ అన్నారు. కరోనా టైంలో ఆక్సిజన్ కొరతతో పడ్డ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నేడు ఆక్సిజన్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా 500 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసుకుంటున్నామని అన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోనేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ 50 వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్‌గా తీర్చిదిద్దుకుంటున్నామని వివరించారు. పారా మెడికల్ సిబ్బందికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని మెడికల్ కాలేజీలకు అనుబంధంగా. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీలు, పారా మెడికల్ కోర్సులు పెట్టుటకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వీ, వైద్య విద్య సంచాలకులు రమేశ్ రెడ్డి, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీ.సీ కరుణాకర్ రెడ్డి, టిఎస్ ఎం ఐ డీసీ ఎం.డీ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి గుమ్మడి కాయ కొట్టి కామారెడ్డి వైద్య కళాశాల లెక్చర్ గ్యాలరీకి ప్రవేశించారు. వారి వెంట ప్రభుత్వ విప్ గంప గోవెర్ధన్, జిల్లా పరిషద్ చైర్ పర్సన్ డఫెదారి శోభ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు హనుమంతు షిండే, జాజాల సురేందర్, మునిసిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్, వైద్య కళాశాల ప్రధానాచార్యులు వెంకటేశ్వర్ తదితరులు పాల్గొని దృశ్యమాధ్యం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చే వైద్య కళాశాలల ప్రారంభోత్సవం, ప్రసంగానికి తిలకించారు. అనంతరం వైద్యకళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థుల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వఘాతం పలుకుతూ ఇక్కడ విద్య నభ్యసించుటకు చక్కటి వాతావరణం కల్పించామని అన్నారు. కామారెడ్డి జిల్లా శాంతికి, మత సామరస్యానికి ప్రతీక అని ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. వైద్య రంగంలో చాలా అవకాశాలుంటాయని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**ధార్మిక చింతనతో మానసిక ప్రశాంతత**

**మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి**

**పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**

కోదాడ, సెప్టెంబర్15 (వాయిస్ టుడే ప్రతినిధి). మోతె మండలం కరక్కయలగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, అన్ని మతాలవారు దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతిక అని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మోతే మండలం కరకాలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దర్గాను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కే సి ఆర్ నాయకత్వంలో ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు,అన్ని పండుగలకు గౌరవిస్తూ, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో జీవించేలా చూస్తోందని తెలిపారు. ప్రతి పండుగను కూడా ప్రభుత్వమే అధికారికంగా జరుపుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ మొదలుకొని క్రిస్మస్ పండగ, రంజాన్ చాలా పండుగలను అధికారికంగా నిర్వహించడంతో పాటు కానుకలను సైతం అందజేస్తోందని వివరించారు.ఇతర రాష్ట్రాలను చూస్తే మతాల మధ్య మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, అనేక కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. కానీ తెలంగాణాలో ఆ శక్తులకు తెలంగాణాలో చోటు లేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతోని ఈ ప్రభుత్వం అన్ని మతాలకు సంబంధించినటువంటి ఔన్నత్యాన్ని చాటుతుందని తెలిపారు. ఎమ్మెల్యే ని దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు పాషా, ఎంపీటీసీల పురం అధ్యక్షులు కాంపాటి ఎంకన్న, సర్పంచి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ లు బాబు, మహేందర్, ముస్లిం మైనార్టీ నాయకులు, డాక్టర్ మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు వీరస్వామి, నర్సిరెడ్డి,ఉపేందర్, దేవల, కట్ట నరసయ్య, చంటి, భోజ్య, తదితరులు పాల్గొన్నారు.



## శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో చోరీ జరిగిన మూడు గంటల్లో నిందితున్ని పట్టుకున్న శంకర్పల్లి పోలీసులు

చేవెళ్ల, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) శంకర్పల్లి మున్సిపల్ అయ్యప్ప రెడ్డి గూడెం లో చోరీ జరిగిన సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఉదయం 10గంటలకు అయ్యప్ప రెడ్డి గూడెం, శంకర్పల్లి పరిధిలో ఒక తాళం వేసి ఉన్న ఇంటి యొక్క తాళాన్ని పగలకొట్టి, ఒక వ్యక్తి లోపలకి అక్రమంగా ప్రవేశించి,బీరువా తాళాన్ని కూడా పగలగొట్టి అందులో ఉన్న 23000/-నగదుని దొంగిలించాడు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న శంకర్పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎ.నాగరాజు తన సిబ్బంది తో కలిసి వెళ్లి నేరం జరిగిన ప్రదేశాన్ని మరియు చుట్టూ పక్కల ప్రాంతాలని క్షుణ్ణంగా పరిశీలించారు. సి సి కెమెరాల సహాయంతో నేరం జరిగిన "3 గంటలలో" నేరస్తుడిని పట్టుకొని అతడి వద్ద నుంచి దొంగిలించబడిన సోత్తుని రికవరీ చేసి ఆ నెరస్తుడిపై కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశారు.


## టెట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లాలో 24 సెంటర్లలో పరీక్ష నిర్వహణ**



కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) శుక్రవారం పట్టణంలోని ఆర్.కె. కళాశాలలో జరుగుచున్న టెట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను, అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నా విధానాన్ని నిశితంగా పరిశిలించారు. చీఫ్ సూపరింటెండెంట్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని 24 కేంద్రాలలో నిర్వహించిన రాష్ట్ర ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష (టెట్ ) మొదటి పేపర్, రెండవ పేపర్ అన్ని పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. మొదటి పేపర్ కు 5,535 మంది అభ్యర్థులకు గాను 4,700 మంది హాజరు కాగా 835 మంది గైర్ హాజరయ్యారని అన్నారు. కాగా రెండవ పేపర్ కు 4,205 అభ్యర్థులకు గాను 3,971 మంది హాజారుకాగా, 234 మంది గైర్ హాజరయ్యారని పేర్కొన్నారు. కాగా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు, రాష్ట్ర పరిశీలకులు సరోజినీ దేవి, డిఈఓ రాజు, పరీక్షల సహాయ సంచాలకులు నీలం లింగం కూడా పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

## సైకో జగన్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



కోదాడ,సెప్టెంబర్15 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అరాచక పాలన చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని కేంద్రం తక్షణమే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని తెలంగాణ తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. కోదాడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్ ప్రభుత్వం అనేక అనైతిక, అప్రజాస్వామిక చర్యలతో ప్రతిపక్ష పార్టీలపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఏపిలో వ్యక్తిగత, భావప్రకటన స్వేచ్ఛలకు సంకెళ్లు వేసి, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి జగన్ అరాచక పాలన చేస్తున్నాడని చెప్పారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకున్నా, గవర్నర్ అనుమతి లేకున్నా పద్నాలుగేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సీనియర్ రాజకీయ నాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని విమర్శించారు. రాజ్యాంగం పట్ల గౌరవం లేని జగన్ కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణమే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విజయ భేరిని విజయవంతం చేయండి

**కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి**



కోదాడ, సెప్టెంబర్15(వాయిస్‌టుడే ప్రతినిధి.): శుక్రవారం ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ తన పార్లమెంటరీ నియోజకవర్గంలో కోదాడ ,హుజూర్నగర్ లో వరుస సన్నాహక సమావేశాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 17న తుక్కుగూడెంలో జరిగే విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేశంలోనే నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నంబర్ 1 స్థానంలో నిలిచినట్లే, 17వ తేదీన జరిగే సభకు జనసమీకరణలో నంబర్ 1గా నిలవాలన్నారు. డిసెంబర్‌లో జరిగే మొత్తం 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడం శ్రీ రాహుల్ గాంధీని భారతదేశానికి తదుపరి ప్రధానిగా చేయడానికి మొదటి అడుగు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలు అమలు చేయాలి



కోదాడ: సెప్టెంబర్ 15(వాయిస్ టుడే ప్రతినిధి)బీ దేశంలో న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాలను అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ కు చెందిన అడ్వకేట్ రాజు పై గురువారం అక్కడి సీ ఐ దురుసుగా ప్రవర్తించడం తో అసభ్య పదజాలం తో దూషించారు. ఈ సంఘటన కు నిరసనగా శుక్రవారం కోదాడ కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రాలలో రోజు రోజుకు న్యాయవాదుల పై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిన సీ ఐ న్యాయవాది పై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని, సదరు సీ ఐ పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కోశాధికారి జానీపాష, కార్యవర్గ సభ్యులు చలం, నాగరాజు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, వెజెళ్ల రంగారావు, సిలివెరు వెంకటేశ్వర్లు, యడ్లపల్లి వెంకటేశ్వర్లు,అక్కిరాజు యశ్వంత్, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో ప్రభుత్వ భాగస్వామ్యం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో సనా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విగ్రహానికి పూజలు చేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....... వినాయక ఉత్సవాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులు ఐక్యతకు ,సోదర భావాలకు, ఆధ్యాత్మికత కు ప్రతీకగా నిలవాలన్నారు. పండుగలో ప్రభుత్వ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సన యూత్ ఆధ్వర్యంలో కోలాహలంగా వినాయక విగ్రహాన్ని సనా కళాశాల వరకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సన యూత్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి గుర్తింపు కోసం జిల్లాలోని గ్రామపంచాయతీలు పోటీతత్వం అలవర్చుకోవాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి

కామారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ (2023) జిల్లాస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన తొమ్మిది గ్రామపంచాయతీలకు అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు, పచ్చదనం, పరిశుభ్రత వంటి కార్యక్రమాలు 100% అమలు చేయాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గం సభ్యులు అంకితభావంతో పనిచేయాలన్నారు. రెండు వేల జనాభా లోపు ఉన్న గ్రామ పంచాయతీలను మొదటి కేటగిరి, 2001 నుంచి 5000 వరకు జనాభా ఉన్న గ్రామపంచాయతీలను రెండవ కేటగిరిగా, 5001 నుంచి పైన అధికంగా ఎంత జనాభా ఉన్న మూడవ కేటగిరీగా గ్రామపంచాయతీలుగా ప్రభుత్వం అవార్డులు ఎంపికకు గుర్తిస్తుందని తెలిపారు. గ్రామాల్లో 100% వ్యక్తిగత మరుగుదొడ్లు వాడుకలో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో తడి పొడి చెత్త వేరుచేసి సేకరించాలని సూచించారు. సేకరించిన చెత్తను ప్రతిరోజు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు పంపే విధంగా చూడాలన్నారు. డంపింగ్ యార్డ్ లో తయారైన సేంద్రియ ఎరువులను రైతులకు విక్రయించి గ్రామపంచాయతీ ఆదాయం పెంచుకోవాలని కోరారు. రాష్ట్రస్థాయిలో జిల్లా గ్రామ పంచాయతీలు అధికంగా అవార్డులు పొందాలని చెప్పారు. జిల్లా స్థాయి అవార్డులు పొందిన గ్రామ పంచాయతీల వివరాలు : శివాయిపల్లి, బస్వాపూర్, పెద్ద మల్లారెడ్డి, వాజిద్ నగర్, బీర్కూర్, అంబారిపేట, దోమకొండ, గర్గుల్, రత్నగిరి పల్లె ఉన్నాయి. సమావేశంలో డి ఆర్ డి ఓ సాయన్న, డిపిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యూ-టర్న్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి వినతి



రఘునాథపల్లి, సెప్టెంబరు 15,(వాయిస్ టుడే) హైదరాబాద్-భూపాలపట్నం- 163 జాతీయ రహదారిపై మండల కేంద్రంలోని రెండు చోట్ల యూ-టర్న్ ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని నిడిగొండ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాక మంత్రి కిషన్ రెడ్డికి అఖిలపక్షం నాయకులు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్-స్టేషన్, సెయింట్ మేరీస్ హైస్కూల్ వద్ద జాతీయ రహదారిపై యూ-టర్న్ లేక పోవడం వల్ల రెండు కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను తొలగించడానికి రెండు చోట్ల యూ-టర్న్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు ఎదురు చూస్తున్న గోల్కొండ, ఇంటర్ సిటీ ఎక్స్ప్రెస్ రైళ్లకు రఘునాథపల్లి స్టేషన్లో హాల్టింగ్ ఇచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అఖిలపక్షం నాయకులు పడకంటి రవిందర్, బెల్లె నాగన్న,కందుల అనిల్ కుమార్,బాలరాజు, శ్రీనివాస్, రవి, కృష్ణమూర్తి, సతీష్, సిద్దయ్య నాగేష్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న బుక్క రజని



కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీర్కూరులో నిర్వహించిన రెడ్ క్రాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని సదాశినగర్ మండలం మల్లుపేట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బుక్క రజని అందుకోవడం జరిగిందని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యధిక మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో కృషి చేసినందుకు గాను ఈ అవార్డును అందజేయడం జరిగిందనీ తెలిపారు. ఈ అవకాశం కల్పించిన మండల ఎంఈఓ యోసఫ్ మరియు రెడ్ క్రాస్ జిల్లా కమిటీకి ఉపాధ్యాయురాలు రజిని కృతజ్ఞత అభినందనలు తెలుపుతున్నామన్నారు.

## టిబి రహిత మండలంగా తీర్చిదిద్దాలి



కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 15.( వాయిస్ టుడే) టిబి రహిత మండలం గా తీర్చిదిద్దాలని, మండలంలోని కాచాపూర్ గ్రామ పి ఎల్ హెచ్ పి పూజ, ఏఎన్ఎం హేమలత సూచించారు. శుక్రవారం టీబీ వ్యాధి నివారణ పై గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని, టిబి నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని, అలాగే పౌష్టికాహారానికి బ్యాంకులో డబ్బులు జమ చేస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో టీవీ సూపర్వైజర్ శ్యాం కుమార్, ప్రోగ్రాం అధికారిని రాధిక, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కెసిఆర్ కమిట్‌మెంట్‌కు నిదర్శనం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు

### మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) వైద్య విద్య పటిష్టత తో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నకమిట్ మెంట్ కు నిదర్శనం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటేనని మంత్రి తారక రామారావు అన్నారు.మెడికల్ కాలేజీ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిరిసిల్ల మెడికల్ కాలేజీ నుండి రాష్ట్ర మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. సిఎం మెడికల్ కాలేజీలను ప్రారంభించి ప్రసంగం ఇచ్చిన అనంతరం మంత్రి కే తారక రామారావు మెడికల్ కాలేజీ ల అధ్యాపకులు, వైద్య విద్యార్థులతో మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పాటైన వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఏటా 10 వేల మంది విద్యార్థులు వైద్య విద్య పూర్తి చేసుకుని డాక్టర్ లుగా బయటకు వస్తున్నారని చెప్పారు. దేశంలో 33 శాతం మంది వైద్య విద్యార్థులు ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వస్తున్నట్లు తెలిపారు.1993 లో నేను బయాలజీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఎంసెట్ రాస్తే 1600 ర్యాంకు వచ్చిందని. అయినా మెడిసిన్ సీట్ రాలేదన్నారు. మా అమ్మకు డాక్టర్ కావాలని. నాన్నకు ఐఏఎస్ కావాలని ఉండేదన్నారు. ఆ రెండూ కాకుండా ప్రజాప్రతినిధి అయ్యాయని చెప్పారు. ఇప్పుడు 10 వేల ర్యాంకు వచ్చినా తెలంగాణలో మెడికల్ సీటు వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో 2009 సంవత్సరంలో డిగ్రీ కాలేజ్ పంచాయతీ ఏర్పాటు ఉండేది అన్నారు. సిరిసిల్లలో పెట్టాలని, వేములవాడలో పెట్టాలని డిమాండ్ వచ్చినప్పుడు ఈ రెండింటి మధ్యలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తెలంగాణ వచ్చాక మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజ్ ,జేఎన్టీయూ ,వ్యవసాయ కళాశాలతో పాటు ఆక్వా హబ్ ను కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీ లో చేరిన విద్యార్థులు 6 నెలలు ఏమైనా చిన్న ఇబ్బందులు ఉన్న సహకరించాలని చెప్పారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు.వైద్యులు ప్రజల ప్రాణాలు కాపాడే రక్షకులు అని, వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే ప్రజలు దేవుళ్ళ తోపాటు వైద్యులను కూడా మొక్కుతారన్నారు. అంతటి పవిత్రమైన వృత్తి వైద్యులదన్నారు. వైద్య వృత్తిలో రాణిస్తూ తెలంగాణకు దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి , సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్,అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్ , గౌతమ్ రెడ్డి , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

కామారెడ్డి/ బిక్కనూర్: సెప్టెంబర్ 15( వాయిస్ టుడే) పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి, ఉప సర్పంచ్ బొడ నరేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు రామచంద్రం, ఎంపీటీసీ ఉప్పల బాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సైదాపూర్ (వాయిస్ టుడే): సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రుద్రారపు రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢగాఢ సానుభూతి తెలిపిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ ఎంపి పొన్నం ప్రభాకర్ అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నరు.కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తీగల పద్మనాభం గౌడ్ ఉప అధ్యక్షులు ఒడ్నాల శ్రీనివాస్,పంజలా శంకర్ గౌడ్, ఏరుకొండ రవి,ఓజ్జా కొమురయ్య, నడిగడ్డ సారయ్య,కానుకయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకొండ రాజేష్ గౌడ్, న్యాదండ్ల రాజకుమార్ గౌడ్, వేముల శ్రీకాంత్,మధు,అరుణ్, పవన్,అర్జున్,మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శక్తితో ఆత్మజాగృతి: బ్రహ్మకుమారి లలిత

గంభీరావుపేట (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బ్రహ్మకుమారీస్ గంభీరావుపేటలో బ్రహ్మకుమారి లలిత గంభీరావుపేట శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో నిత్య మార్గం ఆధ్యాత్మిక విషయాలను బోధిస్తూ నరుణ్ణి నారాయణ శ్రీలక్ష్మి లాగా తయారు చేయడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.మనల్ని మనం తెలుసుకోవడం నేను,నాది అంటే అంటే ఈ జన్మ చక్రంలో పడిపోయి అసలు నేను ఎవ్వరు ఎక్కడి నుంచి వచ్చాను నా తండ్రి ఎవరనేది పూర్తిగా మర్చిపోయాము అని బ్రహ్మకుమారి లలిత తెలిపారు. ఆ యొక్క మరుపును తొలగించి మళ్లీ మనల్ని ఆధ్యాత్మిక ప్రకాశంలో నడిపించడానికి ఆ సదాశివుడు ఈ సృష్టి పైన అవతరించారని అన్నారు.. బ్రహ్మ బ్రహ్మకుమారి లలితతో పాటుగా బ్రహ్మకుమారి సుకన్య, బ్రహ్మకుమారి పద్మ,, కమ్మరి విజయ, చిట్టెంపల్లి లలిత. మద్దికుంట లక్ష్మి, గుర్రం శారద తదితరులు పాల్గొన్నారు



## రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారు చౌక ధరల దుకాణంలో ఈ కేవైసీ చేయించుకోవాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి

గంభీరావుపేట సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆహార భద్రత కార్డులలో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారు స్థానిక చౌకధరల దుకాణాలలోకి వెళ్ళి ఈ కేవైసీ చేయించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు. అనర్హమైన రేషన్ కార్డులు తొలగించేందుకు అసలైన లబ్ధిదారులకు లబ్ధి పొందాలని, ముందు ముందు కొత్తవారికి నూతన ఆహార భద్రత కార్డులు జారీ చేయాలనే ఉద్దేశంతో ఈ కేవైసీ కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి చెప్పారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు వందల నలుబై ఐదు రేషన్ దుకాణాలుండగా అన్నపూర్ణ కార్డులు రెండువందలపది , అంత్యోదయ కార్డులు పదమూడు వేయిల ఏడు వందల రెండు, ఆహార భద్రత కార్డులు ఒక లక్షా అరవై వేయిల అరవై ఉన్నట్లు అధికారి తెలిపారు. రేషన్ కార్డులలో ఉన్న లబ్ధిదారులు కొందరు మరణించినా రేషన్ బియ్యం తీసుకుంటున్నట్లు ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ దృష్టికి వచ్చిందని తెలిసింది. చౌక ధరల దుకాణాల ద్వారా తీసుకుంటు పక్కదారి పట్టిస్తున్నారని దీనివల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని గ్రహించి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిసింది. ఆహార భద్రత కార్డులలో పేర్లు ఉన్న కుటుంబ సభ్యులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి అన్నారు.

## కొత్తపల్లి గ్రామస్తునికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



కొత్తపల్లి/గంభీరావుపేట (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మ్యాడ వంశీధర్ కు పీ హెచ్ డి ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా అవార్డు దక్కింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాడ లింగయ్య లక్ష్మిల చిన్న కుమారుడు వంశీధర్ కష్టపడి చదివి ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్య విభాగంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో వ్యవసాయంలో కలిగే నష్టాలు, నష్ట నివారణ వ్యూహాలపై రైతుల అవగాహన ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి గ్రంథాలు సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ పీ హెచ్ డి పట్టాను అందించింది. వంశీధర్ పి హెచ్ డి పట్టాను సాధించడం పట్ల కొత్తపల్లి గ్రామానికి చెందిన సాక్షి సీనియర్ జర్నలిస్టులు లచ్చులగారి పరశురాములు గౌడ్,, గౌటే దేవేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్దూరి పరుశరాములు గౌడ్, శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటే గణేష్, బీసీ సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బట్టు ప్రవీణ్, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, మహమ్మద్ ఎదుల్,దమ్మ శ్రీనివాస్, వంగ మహేందర్ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# దేశానికే దిక్సూచిగా.. తెలంగాణ వైద్య, ఆరోగ్యం

## ఎట్లుండే తెలంగాణ ఎట్లయింది తెలంగాణ 9 ఏళ్లలో ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కెసిఆర్





సిరిసిల్ల, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రతియేటా పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్ని సృష్టిస్తున్నదనీ, దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వకారణమని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. దేశానికే దిక్సూచిగా, తెలంగాణ వైద్య, ఆరోగ్యం నిలుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది. ఒకే సారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం.. సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం సిఎం కేసీఆర్ చేతులమీదుగా 9 మెడికల్ కాలేజీలు ప్రగతి భవన్ నుండి వర్చువల్ పద్దతిలో ప్రారంభమయ్యాయి.

ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటుంటాం. కానీ ఈ కార్యక్రమం చాలా ఆత్మసంతృప్తి కలిగే గొప్ప సన్నివేశం. ఎందుకంటే పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితులను చూశాం. అటువంటి తెలంగాణలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ సంవత్సరంలో దాదాపు 24 వరకు చేరుకున్నాం. గతంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉంటే.. ఇవాళ ఆ సంఖ్య 26కు చేరింది. వచ్చే విద్యా సంవత్సరానికి 8 కాలేజీలు నూతనంగా ప్రాంరంభం కాబోతున్నాయి. వీటికి కేబినెట్ ఆమోదం కూడా లభించిందని సీఎం కేసీఆర్ తెలిపారు. 2014లో 2850 మెడికల్ సీట్లు ఉంటే 2023 నాటికి 8515 మెడికల్ సీట్లు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాఖ మంత్రి, కార్యదర్శిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. 85 శాతం మెడికల్ సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కాలని పటిష్టంగా పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించాం. అది గొప్ప విజయం. ప్రయివేటు, గవర్నమెంట్ మెడికల్ కాలేజీల ద్వారా సంవత్సరానికి 10 వేల మంది డాక్టర్లను ఉత్పత్తి చేయబోతున్నాం అని కేసీఆర్ పేర్కొన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే, రోగ నిరోధక శక్తి ఉండాలంటే.. తెల్ల రక్త కణాలు ఏ విధంగా పని చేస్తాయో.. తెలంగాణ ఉత్పత్తి చేయబోయే తెల్ల కోట్ డాక్టర్లు రాష్ట్రానికే కాదే.. దేశ ఆరోగ్య వ్యవస్థను కూడా కాపాడుతారని



కేసీఆర్ వివరించారు. ఇందులో ఎవరికి సందేహం లేదు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. విద్యుత్ రంగంతో పాటు సాగు, తాగునీటి రంగంలో అద్భుతాలు సాధించాం. దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగాం. గంజి కేంద్రాలతో విలసిల్లిన ఉన్న పాలమూరు జిల్లాలో ఇప్పుడు వ్యవసాయం పరుగులు పెట్టింది. పాలమూరు ప్రాజెక్టు ప్రారంభించుకోబోతున్నాం. ఒక్క కాలేజీ లేని పాలమూరులో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. ఇది గొప్ప విజయం. నల్లగొండలో మూడు కాలేజీలు వచ్చాయి. మారుమూల జిల్లాలైన ఆసిఫాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలు.. అలా అడవి బిడ్డలు నివసించే ప్రాంతాల్లో కూడా మెడికల్ కాలేజీలు స్థాపించుకొని అద్భుతాలు సృష్టించబోతున్నామని కేసీఆర్ తెలిపారు.

ఒక దేశం కావొచ్చు.. రాష్ట్రం కావొచ్చు.. ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్టంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని కేసీఆర్ తెలిపారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నాం. వందలాది బెడ్స్‌తో మెడికల్ ఫెసిలిటీ వస్తుంది. వైద్యారోగ్య శాఖ చాలా విజయాలు సాధించింది. దేశంలో ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ఇది మన సాధించిన ఘనత. రాష్ట్రం ఏర్పడే నాటికి 17 వేల పడకలు ఉంటే.. ఇప్పుడు 34 వేల పడకలకు చేరుకున్నాం. మరో 6 హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నాయి. వరంగల్‌లో అద్భుతమైన హాస్పిటల్ నిర్మాణం జరుగుతోంది. హైదరాబాద్‌కు నలువైపులా టిమ్స్ నిర్మిస్తున్నాం. గచ్చిబౌలి, ఎల్‌బీ నగర్, అల్వాల్, ఎర్రగడ్డలో 1000 పడకల చొప్పున హాస్పిటల్స్ నిర్మిస్తున్నాం. నిమ్స్‌ను మరో 2 వేల పడకలతో విస్తరిస్తున్నాం. ఆస్పత్రుల్లో పడకల సంఖ్య 50 వేలకు చేరుకోబోతోంది. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖను అభినందిస్తున్నాను అని కేసీఆర్ స్పష్టం చేశారు. కరోనా టైంలో ఆక్సిజన్ చాలా అవసరం ఉండే. దాన్ని గుణపాఠంగా తీసుకొని ఈరోజు వైద్యారోగ్య శాఖ మంత్రి నేతృత్వంలో 500 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసుకుంటున్నాం అని కేసీఆర్ తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోనేందుకు మౌలిక సదుపాయాలు కల్పించుకున్నాం. 50 వేల పడకలను ఆక్సిజన్ బెడ్స్‌గా తీర్చిదిద్దుకుంటున్నాం. 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ కూడా అందుబాటులోకి వస్తున్నాయి. పారా మెడికల్ సిబ్బందికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉంది. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా.. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీలు, పారా మెడికల్ కోర్సులు పెట్టాలని చెప్పాం. వాటికి కూడా చర్యలు తీసుకుంటున్నారని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర చరిత్రలో సుదినం. ఒక రాష్ట్రం ఒకేసారి 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించడం దేశ వైద్య రంగ చరిత్రలోనే మొదటిసారి. ఇది సీఎం కేసిఆర్ పట్టుదలకు నిదర్శనమన్నారు

రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి రావాలని ఆయన మార్గ నిర్దేశంలో ఇంత గొప్ప విజయాన్ని సాధించామన్నారు.గత సంవత్సరం 8 కాలేజీలు ప్రారంభించి తెలంగాణ కొత్త రికార్డు సృష్టించింది. ఈ సంవత్సరం మన రికార్డును మనమే అధిగమించామన్నారు.ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణ వాటా 43 శాతం. ఇది గొప్ప రికార్డు. దేశంలోని మిగితా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి 57 శాతం సీట్లు మాత్రమే అందుబాటులోకి తెచ్చాయన్నారు.మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, 24 గంటల విద్యుత్తు సరఫరా, జిల్లాకో మెడికల్ కాలేజీ, రైతుబంధు వంటి కార్యక్రమాలతో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ఒకప్పుడు బెంగాల్ ఆలోచిస్తుంది.. దేశం అచరిస్తుంది అనే నానుడి ఉండేది. దాన్ని తిరగరాసిన ఘనత సీఎం కేసిఆర్ ది. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ అని సీఎం కేసీఆర్ సంకల్పిస్తే.. దేశం మొత్తం అదే దారిలో నడుస్తున్నది. ఇప్పుడు తెలంగాణ అచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది అన్నంత గొప్పగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారు. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాదు.. సాధించుకున్న రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ దన్నారు.ఈరోజు అడ్మిషన్లు పొందిన వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు. ఇంత గొప్ప పవిత్ర యజ్ఞంలో నాకూ భాగస్వామ్యం కల్పించినందుకు సీఎం కేసీఆర్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు చెప్పారు.

ఈ సందర్భంగా కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం. జిల్లాల్లో నేటి నుండి నూతన మెడికల్ కాలేజీలు నూతనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ ఏ ఎం రిజ్వీ, వైద్య విద్య సంచాలకులు రమేశ్ రెడ్డి, వైద్యశాఖ సిఎం వోఎస్డీ డా. గంగాధర్, కాళోజీ హెల్త్ యూనివర్శిటీ వీ.సీ కరుణాకర్ రెడ్డి, టిఎస్ ఎం ఐ డీసీ ఎం.డీ, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఎంపీలు దామెదర్ రావు, రాములు,కవిత, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధునూధనాచారి, శేరి సుభాష్ రెడ్డి, ఫారుఖ్ హుస్సేన్, ఎమ్మెల్యేలు విప్ రేగాకాంతారావు, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడను కలసిన జోగాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తా: చల్మెడ లక్ష్మీ నరసింహ రావు

వేములవాడ, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) చందుర్తి మండలం జోగాపూర్, గుడిపేటలకు చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సర్పంచ్ మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో కలసిన వీరు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలందరూ కలిసి చల్మెడ లక్ష్మీ నరసింహారావు లక్ష్మీ నరసింహారావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, అంతర్గత రోడ్లు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకులు చల్మెడ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ఉత్సవాలకు గట్టి పోలీసు బందోబస్తు
### ముధోల్ సిఐ వినోద్ రెడ్డి



నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.15(వాయిస్ టుడే) గణేష్ ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ముధోల్ సీఐ వినోద్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్లోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో జరిగేలా చూడాలని, ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ప్రతి గణేష్ మండపాన్ని జియో ట్యాగ్ చేయాలని, ప్రతి గణేష్ మండపాన్ని ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎసైలు సాయికిరణ్, మోహన్ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన చైతన్య పాఠశాల విద్యార్థి

కామారెడ్డి/ బికనూర్, సెప్టెంబర్ 15 ( వాయిస్ ఆఫ్ టుడే) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్చరీ రాష్ట్ర స్థాయి పోటీలకు భిక్కనూరు మండల కేంద్రంలోని చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థి డి. అకుల్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్, ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమకొండ గడికోటలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అకుల్ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అకుల్ ను అభినందించారు, శుభాకాంక్షలు తెలిపారు.



## అంగన్వాడీల సమ్మెకు తెలంగాణ జన సమితి మద్దతు

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.15(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇంచార్జీ సర్దార్ వినోద్ కుమార్ మద్దతు తెలిపారు. శుక్రవారం ముధోల్, తానూర్ మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమ్మె 5 వ రోజుకు చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు లేవనెత్తిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. కనీస వేతనం ప్రకారం రూ.26,000 వేల రూపాయలను చెల్లించాలని, అలాగే రిటైర్ మెంట్ బెనిఫిట్ కింద అంగన్వాడీ టిచర్లకు 10 లక్షలు, హెల్పర్లకు 5 లక్షలు చొప్పున ఇవ్వాలని, తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం కొరకు 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులు,అలాగే హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలనీ సర్దార్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేష్మ, విజేఎస్ రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసి రామ్, టీజేఎస్ నాయకులు మీనాజ్, రామ్, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సావిత్రి, స్వర్ణాలత, నర్సు బాయి, మీనాక్షి, సవిత, వాణి, లక్ష్మి, రాణి, రామ బాయి, రాజమనీ, తదితరులు పాల్గొన్నారు.





## కరెంట్ షాక్‌తో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకుంటా..

**ప్రభుత్వ నుండి వచ్చే ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందజేసేందుకు కృషి చేస్తా**

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**విద్యుత్ అఘాతం తో మృతిచెందిన వారికి నివాళులర్పించిన భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- విద్యుత్ షాక్ తో కౌలు రైతులు భార్యాభర్తలు ఇరువురు మృతి చెందిన వారి కుటుంబాలను తాను ఆదుకుంటూ,ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను వెంటనే అందజేసేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం నాగారం గ్రామం లో వ్యవసాయ పొలంలో కౌలు రైతులు బండ అంజయ్య,బండ జంగమ్మ భార్యాభర్తలు ఇద్దరు పశువులకు గడ్డి కొస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ అఘాతం తో మృతి చెందారు. ఈ విషయం తెలవగానే భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,రామన్నపేట ప్రభుత్వ వైద్యశాల లోని మార్చురీ గదిలోని మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ప్రమాదానికి గల కారణాలను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,మృతి చెందిన కుటుంబాలను తాను ఆదుకుంటూ,తక్షణమే ప్రభుత్వం నుండి వచ్చే ఎక్సగ్రేషియా ను అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వాహనం దగ్ధం
### త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.15(వాయిస్ టుడే) బాసర మండలములోని కిర్గుల్ (బి) గ్రామంలో శుక్రవారం ఉదయం స్కార్పియో వాహనం షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కుటుంబీకుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇసాక్ స్కార్పియో తమ ఇంటి ముందర నిలిచి ఉన్న స్కార్పియో వాహనం, నుండి ఒకేసారి మంటలు చెలరేగడంతో అక్కడే ఉన్న స్థానికలు, మంటలు ఆర్పడానికి ప్రయత్నాలు చేశారు. వానానికి తగిలిన మంటలను ఎటికేలకు ఆర్పి వేశారు. ఈ నేపథ్యంలో వాహనదారుడు మాట్లాడుతూ వాహనం కొన్ని రోజుల నుండి ఇంటి ముందర ఉండడంతో భారీ వర్షాల వలన వాహనంలో ఎలుకలు చెరి వైర్లను కట్ చేశాయని దీనితో న్యూట్రల్ ఫేస్ వైర్లు బ్యాటరీ నుండి తగిలి వాహనంలో ఉన్న సీట్లకు మాటలు తగలడంతో ఒకేసారి దట్టమైన పొగులతో పాటు మంటలు చెలరేగడంతో వానం పూర్తిగా దగదమైందని పేర్కొన్నారు. అయితే వానంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తృటిలో తప్పిందని, గ్రామస్తులు, తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 16 సెప్టెంబరు, 2023



## ఘనంగా వంశీ పుట్టినరోజు వేడుకలు

అశ్వాపురం, సెప్టెంబర్ 15: (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు మోదుగు వంశీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు లంకెల రమేష్ యాదవ్, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శి చుంచు రామ్మూర్తి, అశ్వాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి కిరణ్, రాయపూడి అశోక్, మామిడాల శివయ్య, కాలవ సంసోన్, మేకల భాస్కర్, కరకపల్లి డేవిడ్, మడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా ముధోల్ ఎంపిక



నిర్మల్ జిల్లా. సెప్టెంబర్. 15(వాయిస్ టుడే) స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకం కింద ముధోల్ జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. ఇంకుడు గుంతలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కలిగివున్న 15 గ్రామ పంచాయతీలు జిల్లాలో ఎంపిక అయ్యాయి. 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉన్న ముధోల్ ఉత్తమ గ్రామపంచాయతీ గా ఎంపికైంది. శనివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా గ్రామపంచాయతీకి అవార్డు అందజేయనున్నారని వెల్లడించారు.

## చిన్నారి నివేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) కనగర్తి గ్రామమానికి చెందిన నిరుపేద కుటుంబము పులి నిర్మల రవి దంపతుల 8నెలల చిన్నారి నివేద గురువారం రోజున ఉదయం హైదరాబాద్ లోని నిలోఫర్ హాస్పిటల్ నందు తుదిశ్వాసవిడిచి, మనకు కనబడని లోకాలకు వెళ్ళి పోయింది. చిన్నారి నివేద ఆత్మకు శాంతి చేకూరాలని ట్రస్టు 13 గ్రూపులలో ఉన్న 4393 మంది సభ్యుల తరపున మరియూ ఆ చిన్నారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని చిన్నారికి వచ్చిన కష్టం తమ కష్టంగా భావించి గొప్ప మనస్సుతో విరాళాలు అందించిన దాతల తరపున భగవంతుడిని కోరుతూ, ఈ అమ్మాయి ఆరోగ్యం త్వరగా బాగుపడాలని 15,348/- రూపాయలు విరాళాల రూపంలో అందించారు దాతలు అందించిన 15,348/- రూపాయలు ట్రస్టు సభ్యులు కనగర్తి వెళ్లి నిరుపేద కుటుంబానికి సంబంచిన వారికుటుంబ సభ్యులకు శుక్రవారం రోజున చెక్కు అందజేసి పులి నిర్మల రవి దంపతుల పెద్ద కూతురు పేర ఇట్టి రూపాయలు బ్యాంకులో ఫిక్స్ చేస్తే ఆ అమ్మాయి పెళ్లివరకు కొంతమొత్తం జమ అయ్యి అమ్మాయి పెరిగి పెద్దయ్యాక పెళ్లికి ఉపయోగపడుతుంది ట్రస్టు సభ్యులు సలహా ఇవ్వడంతో మంచి ఆలోచన అని కనగర్తి గ్రామప్రజలు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, ప్రతాప నటరాజు, గొండ ప్రసాద్, అమర్ పాల్గొన్నారు.

## గ్రామాలను ఆధునీకరించడంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ

### ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్15(వాయిస్ టుడే) గ్రామ పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షన్ కు ఎంపిక అయ్యేవిధంగా సేవలు అందించి పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్ లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలవగా సర్పంచ్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాలలో తమ సేవలను అందించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా గర్రెపల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ కు రాష్ట్ర స్థాయిలో ఎంపికై అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు,ఈ సందర్భంగా సర్పంచ్ ను అభినందిస్తూ ముందు ముందు గ్రామంలో మరిన్ని సేవలు అందించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనవేణి మధు, పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు..

# టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ తో ఒప్పందం

### గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి

### మెడికల్ కళాశాలలో మంత్రి కేటీఆర్ సమక్షంలో ఒప్పందం



రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) ఈ రోజు జిల్లా కలెక్టర్, అనురాగ్ జయంతి ఆద్వర్యంలో, గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వారితో, మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఒప్పందం పత్రాన్ని గౌరవ మంత్రివర్యులు, తారక రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం కిశోర బాలికలకు, మహిళలకు, ఎన్నో రకాల వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అనేక వసతులు, సౌకర్యాలను కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతం మరియు మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థినిలు ఆధునిక ప్రపంచంతో పోటీపడేలాగా జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రణాళికలు రూపొందించింది.

జిల్లా యంత్రాంగం, తారక రామారావు ఆదేశాలతో జిల్లాలో చదువుతున్న బాలికలు అందరికీ ప్రత్యేక శిక్షణ ఇప్పించడానికి ప్రపంచ ప్రతిష్టాత్మక సంస్థ సామాజిక శాస్త్రాలలో రారా అని, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, ముంబై వారి సహకారంతో ఒక ఒప్పందానికి రావడం జరిగింది. దీనిలో భాగంగా పిల్లలకు సైన్స్ పాఠాలు, టెక్నాలజీ, ఇంగ్లీష్ మరియు మ్యాథమెటిక్స్ మొదలైన సబ్జెక్టులలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రత్యేక పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. లింగ వివక్ష అంతమొందించడానికి లింగ సమానత్వము సాధికారిక సాధించడం కోసం యవ్వన దశ నుంచే ఏర్పాట్లు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఆధునిక పోటీ ప్రపంచంలో పిల్లలకి కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ కేజీబీవీ పాఠశాలల్లో నూతన వరువాడితో ఈ లాబరేటరీలు స్థాపించబడుతున్నాయి. దీనికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబై వారు అన్ని విధాలుగా ప్రణాళిక బద్ధంగా రూపొందించిన సిలబస్ ను అందిస్తున్నారు. అన్ని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలోని విద్యార్థులను రెండు గ్రేడులుగా విభజిస్తారు, అందులో విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ వంటి అంశాలను ప్రాక్టికల్ గా నేర్పించడం, కృత్యాదార పద్ధతి ద్వారా విద్యను అందించడం, ప్రయోగ నైపుణ్యాలు నేర్పించడం, స్వయంగా చేసి చూపించే నైపుణ్యాలను పెంపొందించడం నేర్పిస్తారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలు కూడా పెంపొందించడం జరుగుతుంది. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా ఉండాలి, నిర్ణయం తీసుకోవడం లాంటి నైపుణ్యాలు ఎలా ఉండాలి, సమస్య పరిష్కార నైపుణ్యాలు ఎలా ఉండాలి, నాయకత్వం నైపుణ్యాలు ఎలా ఉండాలి, నిర్వహణ నైపుణ్యాలు ఎలా ఉండాలి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా కావాలంటే ఎలాంటి నైపుణ్యాలు ఉండాలి, ఇలాంటి అతి ముఖ్యమైన జీవన నైపుణ్యాలను నేర్పించడానికి, వివరించడానికి ప్రత్యేక మాడుల్స్ తయారు చేయడం జరిగింది. దీనిలో నిష్ణాతులైన ప్రొఫెసర్లు, పాఠశాల విద్యాశాఖ మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో కూడిన బృందం దీనిని పర్యవేక్షిస్తుంది...

ఇలాంటి వినూత్న కార్యక్రమం రాష్ట్రంలో మరెక్కడ లేదు. కావున ఇది ప్రయోగాత్మకంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్వయంగా పలు ప్రజెంటేషన్, చర్చలలో పాల్గొని విలువైన సూచనలు సలహాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి ప్రత్యేక నైపుణ్యాలు నేర్పించడానికి కౌన్సిలర్స్ తో కూడిన టీం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ఈనాటి పోటీ ప్రపంచంలో భాగంగా ఆంగ్లభాష నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి ఆంగ్ల భాషలో మాట్లాడడానికి, ఆంగ్లభాషని పట్టు సాధించడానికి, ప్రత్యేకమైన మాడుల్స్ , శిక్షణలు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దీనిలో భాగంగా కేజీబీవీ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క శక్తి సామర్థ్యాలను నైపుణ్యాలను పెంపొందించడానికి, అలాగే మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సఖి, ఉమెన్ ఎంపవర్మెంట్, ఐసిపిఎస్, చైల్డ్ లైన్, బాల రక్షాభవన్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇది లింగ సమానత్వానికి సాధించడానికి బాలికలలో బంగారు భవిష్యత్తు నిర్మించడానికి దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఆఫ్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డాక్టర్ జోసఫ్ అంతోని , ప్రాజెక్టు కోఆర్డినేటర్ గ్రేస్ వర్షిత , జిల్లా సంక్షేమ అధికారి, పి. లక్ష్మీరాజం , మరియు జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ కవితపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపుకు నిరసన నిరసన తెలిపిన భారత జాగృతి

కామారెడ్డి పట్టణం, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే) ఎం ఎల్ సి కల్వకుంట్ల కవితపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ శుక్రవారం భారత జాగృతి ఆధ్వర్యంలో నిజాం సాగర్ చౌరస్తా వద్ద గల కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత జాగృతి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల అనంత రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని దర్యాప్తు సంస్థలను తమ జేబు సంస్థగా మారుస్తూ తమకు అనుకూలంగా లేని వారిపై కక్షసాధింపు చేర్యలకు పాల్పడుతున్నదని , ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. రాష్ట్రంలో బా జా పా బలహీన పడిన ప్రతీసారి దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేసి కక్ష సాధిస్తున్నారని , ఇలాంటి తాటాకు చప్పుళ్లకు మా అధినేత్రి కవిత బెదిరే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. బిజెపి నిరక్తసహత విధానానికి నిరసన తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు .ఈ కార్యక్రమంలో ఆవునూరి రమణారావు , తోట వంశీ , చక్రధర్ కులకర్ణి , శ్రీ రాం వెంకటేష్ , కామటి శేఖర్ స్వామి గౌడ్, సాయిరాం , ఆవుసుల రాజు , బజా లలిత, ఈరం రవి ,బోధస్ నరేష్ , బోట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన టెట్ పరీక్షలు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### టెట్ పరీక్షకు ఉదయం 78.93 శాతం, మధ్యాహ్నం 90.78 శాతం హాజరు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) జిల్లాలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం టెట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. జిల్లాలో 4 వేల 909 మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాసేందుకు జిల్లాలో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా ఉదయం టెట్ పరీక్షకు 2 వేల 553 మంది అభ్యర్థులకు గాను 2 వేల 15 మంది అభ్యర్థులు హాజరు కాగా, 538 మంది గైర్హాజరు అయ్యారని, ఉదయం మొత్తం 78.93 శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు. టెట్ పరీక్ష మధ్యాహ్నం పేపర్ కు జిల్లాలో 2 వేల 356 మంది అభ్యర్థులకు గాను 2 వేల 139 మంది అభ్యర్థులు హాజరు కాగా, 217 మంది గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం మొత్తం 90.78 శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. టెట్ పరీక్షా కేంద్రం తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులకు నిబద్ధతతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సెక్టోరల్ అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికలకు ముందు, పోలింగ్ సందర్భంగా, పోలింగ్ అనంతరం వివిధ స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించవలసి ఉంటుందని, ఎన్నికల కమీషన్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధుల పర్యవేక్షణకు 62 రూట్లలో 73 మంది సెక్టార్ అధికారులుగా, 62 మంది పోలీసు సెక్టార్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులలో నియమింపడిన సెక్టార్ అధికారులు పోల్ డే వారం రోజుల ముందు నుండి స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గా వ్యవహరింపబడతారని తెలిపారు. ఒక సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు ఉంటాయని, పోలింగ్ ముందు పోలింగ్ లొకేషన్లు, ఓటర్లు, వల్నరబిలిటి మ్యాపింగ్, పోలింగ్ తర్వాత బాధ్యతలు ఉంటాయని తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధి లోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచర్, ర్యాంప్, త్రాగు నీరు, లైటింగ్, విద్యుత్, హెల్ప్ డెస్క్, టాయిలెట్స్ తదితర వసతులు ఉండేలా పరిశీలించాలని తెలిపారు. నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, ఎప్పటికప్పుడు నిర్ణీత ప్రొఫార్మాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఎన్నికల విధులలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళిని) ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక వ్యక్తుల గుర్తింపు, పోలింగ్ రోజు ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా, అధిక శాతం పోలింగ్ జరిగేలా కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు రిజర్వ్ ఈవిఎం యంత్రాలు, ఎక్స్ ట్రా పవర్ బ్యాక్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన భద్రత ఉండేలా చూసుకోవాలని, పోలింగ్ ప్రక్రియ సమయానికి ప్రారంభం అయ్యేలా, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ బూత్ వద్ద ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు పరిశీలించాలని తెలిపారు. మీ సెక్టార్ పరిధిలోని అధికారులు, బూత్ లెవల్ అధికారుల ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా మీవద్ద ఉండాలని, మీ సెక్టార్ పై , పోలింగ్ స్టేషన్ల మీద, రూట్ ల పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మీ మీ గ్రూపులలో పోస్ట్ చేసే సమాచారంపై అవగాహన కలిగి ఉండాలని, సెక్టార్ పోలీస్ అధికారులతో సమాచారం పంచుకోవాలని, తరచుగా జూమ్, టెలికాన్ఫరెన్స్, సమావేశాల ద్వారా ఎన్నికల విధులపై మీతో సమీక్షించడం జరుగుతుందని, ఎన్నికల విధులలో అలక్ష్యంగా ఉండకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు సెక్టార్ అధికారులు,పోలీస్ సెక్టార్ అధికారులు ఎన్నికలలో పాటించవలసిన విధులు బాధ్యతలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, ఇ.ఆర్.ఓ.లు (తహసిల్దార్లు), ఎం.పి.డి.ఓ.లు, సెక్టార్ అధికారులు, పోలీసు సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.